
సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+14 వెల: ₹ 5.50
సంపుటి: 16
సంచిక: 68
మంగళవారం 30-5-2023
SIMULTANEOUSLY PRINTED AT TADEPALLI GUDEM | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'







ఓం నమో వేంకటేశాయ
జోహార్ వై.యస్.ఆర్
వల్లభనేని బాలశౌరి
పార్లమెంట్ సభ్యులు - మచిలీపట్నం
4 Years of JAGAN Mark Governence
Never Before Ever After
మా నమ్మకం నువ్వే జగనన్న
సంక్షేమ సారథిగా అభివృద్ధి వారధిగా
ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ
భావితరాల భవిష్యత్తుకి భరోసా కల్పించిన
జగన్ మోహనుడి జన సమ్మోహన పాలన
నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా
శుభాకాంక్షలతో...
4 Years
Golden Era
దాసరి కిరణ్ కుమార్
టిటిడి బోర్డు మెంబర్



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+14 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 68

SIMULTANEOUSLY PRINTED AT TADEPALLI GUDEM | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

మంగళవారం 30-5-2023

4 Years

ప్రగతిపథంలో నాలుగేళ్లు..

ఇచ్చిన మాటే లక్ష్యంగా

సుపరిపాలన



నాలుగేళ్లలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 98.5 శాతం అమలు

కులం, మతం, ప్రాంతం, వర్గం చూడకుండా సంక్షేమాభివృద్ధి పథకాలు

- పేదరికం నుంచి కుటుంబాలను పైకి తీసుకురావడమే లక్ష్యం
- ప్రతి కుటుంబం భవిష్యత్తు బాగుండాలనే ధ్యేయంతో పాలన
- కోవిడ్ సంక్షోభం, ఆర్థిక కష్టాలను అధిగమించి మరీ పథకాల అమలు
- నాలుగేళ్లలో అన్ని వర్గాలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 10.46 కోట్ల ప్రయోజనాలు.. ఇందుకోసం ఏకంగా రూ.3.02 లక్షల కోట్లు వ్యయం
- సంక్షేమంలోనూ బీసీలకు సామాజిక న్యాయం
- ఇళ్ల స్థలాల లబ్ధిదారుల్లో అత్యధికంగా 16.70 లక్షల మంది బీసీలే
- పాలనా సంస్కరణలతో ప్రజల వద్దకే పారదర్శక పాలన

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకిచ్చిన మాట నెరవేర్చడమే లక్ష్యంగా నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 98.5 శాతం నెరవేర్చడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గంతో పాటు చివరికి ఎవరికి ఓటు వేశారన్నది కూడా చూడకుండా సుపరిపాలన అందించారు. చెప్పిన మాట మేరకు సంక్షేమాభివృద్ధి పథకాల అమలు కొనసాగిస్తున్నారు. పేదరికం నుంచి కుటుంబాలను పైకి తీసుకురావడమే లక్ష్యంగా మేనిఫెస్టోలో చెప్పని పథకాలను సైతం అమలు చేశారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం నిన్నటి కంటే నేడు.. నేటి కంటే రేపు.. రేపటి కంటే భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంగా నాలుగేళ్ల పాలన కొనసాగించారు. కోవిడ్ సంక్షోభం, ఆర్థిక కష్టాలను అధిగమించి మరీ పథకాలు అమలు చేసి విశ్వసనీయతకు మారు పేరుగా పాలన సాగుతోంది. గత ప్రభుత్వాలకు భిన్నంగా, మేనిఫెస్టో అంటే పవిత్ర గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా అమలు చేసి చూపించారు. అందుకే ధైర్యంగా 'గడప గడపకు మన ప్రభుత్వం' ద్వారా

మిగతా 3వ పేజీలో ▶

దూసుకెళ్తున్న పారి'శ్రామికం'



రాష్ట్ర ప్రభుత్వ కృషితో ఏపీవైపు దిగ్గజ సంస్థల చూపు

- భారీగా పెట్టుబడులు పెడుతున్న అంబానీ, అదానీ, టాటా, బిర్లా, భజాంకా, జిందాల్ తదితరులు
- లక్షలాది మందికి లభిస్తోన్న ఉపాధి.. కొత్తగా పోర్టులు, హార్బర్లు, పారిశ్రామిక పార్కులు, విమానాశ్రయాల నిర్మాణం
- విశాఖ కేంద్రంగా ఐటీలోనూ ముందుకు..

ఆరోగ్యానికి బలం



వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

సుజలాం.. సుఫలాం.. సస్యశ్యామలం



రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చిన సీఎం వైఎస్ జగన్

వస్తున్నారు టాపర్లు



మారిన సర్కారు బడి.. మురిసిన చదువుల తల్లి

అట్టడుగు వర్గాల ముందడుగు




బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సింహ భాగం పదవులు

రైతుకు అసలైన భరోసా



వ్యవసాయదారులకు చేదోడుగా నిలుస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం

వివరాలు 2,3,6,10,11 పేజీల్లో..





ఆరోగ్యానికి బలం!



నాలుగేళ్లలో వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు
రూ.16 వేల కోట్లతో జవసత్వాలు కల్పించిన సీఎం జగన్
ప్రభుత్వాస్పత్రుల్లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది
17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుతో చరిత్ర
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాతో పేదలకు కొండంత అండ
ఏకంగా 3,255 ప్రొసీజర్‌లకు ఉచిత వైద్యం
రెండు పథకాల కోసమే రూ.8,302 కోట్లు వ్యయం
ఫ్యామిలీ డాక్టర్‌తో గ్రామీణుల ముంగిటకు వైద్య సేవలు



మచిలీపట్నంలో నిర్మాణం పూర్తి చేసుకుంటున్న వైద్య కళాశాల భవనాలు

సాక్షి, అమరావతి: దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా వైద్య, ఆరోగ్య రంగంలో నియామకాలతోపాటు పెద్ద ఎత్తున మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత అనే మాటకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం మొదలు నాడు–నేడు ద్వారా వసతులతో తీర్చిదిద్దింది. కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణంతోపాటు ఫ్యామిలీ డాక్టర్ విధానం లాంటి విప్లవాత్మక చర్యలతో ఆరోగ్య రంగం ముఖ చిత్రాన్నే మార్చేసింది.

కొరతకు చెక్

రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 2019 నుంచి ఇప్పటివరకు ఏకంగా 48,639 వైద్య సిబ్బంది పోస్టులను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం భర్తీ చేయడం గమనార్హం. పదవీ విరమణ తదితర కారణాలతో ఖాళీ అయ్యే పోస్టులను ఎప్పటికప్పుడు గుర్తించి భర్తీ చేసేలా అత్యవసర అనుమతులు ఇచ్చింది. కేవలం వైద్య శాఖలో పోస్టుల భర్తీ కోసమే ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేస్తున్నారు.

నాలుగేళ్లలో వైద్య పోస్టుల భర్తీ ఇలా..

వైద్య సిబ్బంది	పోస్టులు
స్పెషలిస్ట్ వైద్యులు	3,899
మెడికల్ ఆఫీసర్‌లు	2,088
స్టాఫ్ నర్సులు	5,777
ఏఎన్ఎంలు	13,540
ఎంఎల్‌హెచ్‌పీలు	10,032
పారా మెడికల్ సిబ్బంది	9,751
డీఈఓలు	249
ఇతరులు	3,303

నాడు-నేడుతో మహర్దశ

టీడీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ రూ.16 వేల కోట్లకు పైగా నిధులను కేటాయించారు. నాడు–నేడు కార్యక్రమంతోపాటు 2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. 1,142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటికే సొంత భవనాలున్న వాటికి మరమ్మతులు చేయడంతో పాటు పాత భవనాల స్థానంలో కొత్తవి నిర్మిస్తున్నారు. 882 చోట్ల పనులు పూర్తి కావటంతో ఆస్పత్రులు అధునాతనంగా తయారయ్యాయి. 121 సీహెచ్‌సీలు, 42 ఏరియా ఆస్పత్రులు, రెండు ఎంసీహెచ్ ఆస్పత్రులను అభివృద్ధి చేశారు. రూ.50 కోట్లతో ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం రీసెర్చ్ సెంటర్ నిర్మాణం దాదాపు పూర్తయింది.

ఈ ఏడాదే 5 కొత్త వైద్య కళాశాలలు

వైద్య సదుపాయాలను బలోపేతం చేయడంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ రూ.8,480 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటును చేపట్టారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఐదు కళాశాలల్లో ఎంబీబీఎస్ అడ్మిషన్లు కల్పించాలని నిర్దేశించుకోగా ఇప్పటికే నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం, విజయనగరం కళాశాలలకు అనుమతులు వచ్చాయి. రాజమండ్రి వైద్య కళాశాలకు త్వరలో అనుమతి రానుంది. తద్వారా ఒక్కో చోట 150 సీట్లు చొప్పున మొత్తం 750 సీట్లు పెరగనున్నాయి. 2024–25లో పులివెందుల, పాడేరు, ఆదోని కళాశాలలు అందుబాటులోకి రానుండగా ఆ తర్వాత ఏడాది మిగిలిన తొమ్మిది కళాశాలలను ప్రారంభించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. మరోవైపు ఇప్పటికే ఉన్న కళాశాలలు, ఆస్పత్రులను రూ.3,820 కోట్లతో బలోపేతం చేస్తోంది. వీటన్నింటి ఫలితంగా 627 పీజీ సీట్లు పెరిగాయి. తద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ వైద్యుల సంఖ్య పెరగనుంది.



ప్రజారోగ్యానికి రక్ష

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రజారోగ్యానికి రక్షణ కల్పిస్తున్నారు. గత నాలుగేళ్లలో ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాల కోసం ప్రభుత్వం రూ.8,302.47 కోట్లు ఖర్చు చేసింది. ఆరోగ్యశ్రీ ద్వారా 36,19,741 మంది, ఆసరా ద్వారా 16,20,584 మంది లబ్ధి పొందారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ పథకం పరిధిలోకి తేవడంతో 1.4 కోట్లకు పైగా కుటుంబాలకు ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. 2014–19 మధ్య ఆరోగ్యశ్రీలో కేవలం 1059 ప్రొసీజర్స్ మాత్రమే అందుబాటులో ఉండగా ఇప్పుడు 3,255కి పెరిగాయి. ఆరోగ్య ఆసరా ద్వారా శస్త్ర చికిత్స అనంతరం వైద్యులు సూచించిన మేరకు రోగి కోలుకునే సమయంలో రోజుకు రూ.225 లేదా నెలకు గరిష్టంగా రూ.ఐదు వేల వరకు ప్రభుత్వం సాయం అందిస్తోంది.

2019 నుంచి ఆరోగ్యశ్రీ అమలు

సంవత్సరం	లబ్ధిదారులు	ఖర్చు (రూ.కోట్లలో)
2019-20	6,44,387	1,501.86
2020-21	8,33,504	1,676.96
2021-22	10,10,022	1,920.2
2022-23	11,31,828	2,192.46

ఆరోగ్య ఆసరా

సంవత్సరం	లబ్ధిదారులు	ఖర్చు (రూ.కోట్లలో)
2019-20	1,07,233	79.54
2020-21	2,77,563	194.31
2021-22	5,05,515	297.98
2022-23	7,30,273	439.16

108 సేవలకు పూర్వ వైభవం

దివంగత వైఎస్సార్ ప్రారంభించిన 108 అంబులెన్స్ సేవలను గత సర్కారు నిర్వీర్యం చేసింది. సీఎం జగన్ అధికారంలోకి రాగానే మండలానికి ఒక్కొక్కటి చొప్పున 104, 108 వాహనాలను సమకూర్చారు. 768 అంబులెన్స్‌లతో 2020లో సేవలను విస్తరించారు. తాజాగా మరో 146 అంబులెన్స్‌లను కొనుగోలు చేస్తున్నారు. రోజుకు సగటున 3,300 మంది అంబులెన్స్ సేవలను ప్రస్తుతం వినియోగించుకుంటున్నారు. 104 ఎంఎంయూలను తొలుత మండలానికి ఒకటి చొప్పున 676 వాహనాలను సమకూర్చారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులోకి రావడంతో 104 ఎంఎంయూలు మరో 256 వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 500 కొత్త వాహనాలతో 'డాక్టర్ వైఎస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను విస్తరించారు. రోజుకు సగటున 631 మంది బాలింతలను క్షేమంగా ఇళ్లకు చేరుస్తున్నారు.

పల్లెల్లోనే వైద్యం

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సంరక్షణ లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు రెండు సార్లు గ్రామాలను సందర్శిస్తున్నారు. 104 మొబైల్ మెడికల్ యూనిట్(ఎంఎంయూ)తో పాటు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపీ సేవలు అందిస్తున్నారు. మంచానికి పరిమితం అయిన వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్యశ్రీ రోగులను మధ్యాహ్నం నుంచి పరామర్శిస్తూ ఇంటి వద్దే వైద్య సేవలు అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యంపై వాకబు చేస్తున్నారు. ఇప్పటి వరకూ వైద్యులు గ్రామాలకు వెళ్లి 1,17,08,895 మందికి వైద్య సేవలు అందించారు.



ప్రకాశం జిల్లా అల్లూరు గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న మొబైల్ మెడికల్ యూనిట్ వైద్య సిబ్బంది (ఫైల్)

ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ
Andhra Pradesh Medical Services and Infrastructure Development Corporation

APMSIDC

ప్రజల ముంగిటకే నాణ్యమైన ప్రభుత్వ వైద్యం, ఇతర సౌకర్యాల కల్పన అందించి అలాగే విద్యార్థులు వైద్య విద్య / నర్సింగ్ తదితర ఉన్నత చదువులకై వేరే ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందులు పడకుండా జిల్లాకో మెడికల్ కాలేజ మరియు వైద్య సౌకర్యాలతో అనుబంధ ఆసుపత్రి ఏర్పాటుచేస్తున్న ముఖ్యమంత్రివర్యులు

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారికి

నాలుగేళ్ళ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు...



గౌరవ శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు
ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రం అంతటా ఉన్న హాస్పిటల్స్ మరియు ఆరోగ్య సంరక్షణ సేవలకు జీవం పోసేందుకు సమగ్రమైన పథకాన్ని ప్రారంభించి, వినూత్నమైన మరియు ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకుని అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ప్రస్తుతం దృష్టి కేంద్రీకరించింది. రాష్ట్రం అంతటా ఉన్న హాస్పిటల్స్, ఆరోగ్య సంరక్షణ సేవలకు పునరుజ్జీవం పోసేందుకు రూ.16,855 కోట్ల బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రంగా నాడు నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఇక్కడ పేర్కొన్న వాటితో పాటు ప్రాథమిక, మాధ్యమిక మరియు అత్యున్నత ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను పటిష్టపరచి, అభివృద్ధి చేయడం జరుగుతుంది.

ప్రతి ఒక్కరికి అందుబాటులో కార్పొరేట్ వైద్యం

మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్స్ (రూ.246 కోట్లు)
- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం మరియు డోర్నాల వద్ద (5) మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్స్ కోసం నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయి.

స్పెషాలిటీ హాస్పిటల్ (రూ.272 కోట్లు)
- కడప వద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, క్యాన్సర్ హాస్పిటల్ మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టబడినవి.

సూపర్-స్పెషాలిటీ హాస్పిటల్ (రూ.50 కోట్లు)
- కిడ్నీ రిసెర్చ్ సెంటర్ మరియు డయాలసిస్ యూనిట్ కొరకు పలాస వద్ద సూపర్-స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు చేపట్టబడినవి.

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్

- వైద్య సేవలు అవసరమైన వారికి ఆరోగ్య సంరక్షణ సేవలు మెరుగుపరిచేందుకు సమాజంలోని గడప గడపకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. అందులో భాగంగా వైద్య అధికారులు ఆరోగ్య సంరక్షణ సహాయ సిబ్బందితో పాటు వైద్య సేవలు అందించేందుకు పదిహేను రోజులకు ఒకసారి డా॥ YSR విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శిస్తారు. ఈ సేవలు అందిచేందుకు (938) MMUలు వినియోగించబడుతున్నాయి.

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు (రూ.2,764 కోట్లు) :
- YSR హెల్త్ క్లినిక్స్ (రూ.1,692 కోట్లు) రాష్ట్రం మొత్తం 10,032 హెల్త్ క్లినిక్స్
- PHCల నిర్మాణం/ పటిష్టపరచుట (రూ.670 కోట్లు) మొత్తం 1,142 PHCలు.
- YSR అర్బన్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణం/ పటిష్టపరచుట (రూ.402 కోట్లు)

మాధ్యమిక ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు (రూ.1,223 కోట్లు) :
- కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ మరియు ఏరియా హాస్పిటల్స్ నిర్మించుట/ పటిష్టపరచుట (రూ.1,223 కోట్లు) : రాష్ట్రం అంతటా 121 CHCలు మరియు 42 AHలు మరియు 2 MCH/CDHలు నిర్మించబడుతున్నాయి / పటిష్టపరచబడుతున్నాయి. అన్ని పనులు జరుగుతున్నాయి.

నూతన వైద్య కళాశాలలు, నూతన బోధన హాస్పిటల్‌లు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు (రూ.12,868 కోట్లు) :
- 17 కొత్త వైద్య కళాశాలల స్థాపన (రూ.8,480 కోట్లు): పాడేరు, విజయనగరం, నర్సీపట్నం, రాజమండ్రి, పాలకొల్లు, అమలాపురం, ఏలూరు, మచిలీపట్నం, బాపట్ల, మార్కాపురం, పిడుగురాళ్ళ, మదనపల్లి, పులివెందుల, పెనుకొండ, ఆదోని, నంద్యాల మరియు పార్వతీపురం వద్ద కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు పనులు ప్రారంభించబడినవి. ప్రతి కొత్త వైద్య కళాశాలతో పాటు ఒకనర్సింగ్ కాలేజ్ నెలకొల్పేందుకు ప్రతిపాదించడం జరిగింది. దాని వలన ప్రభుత్వ కాలేజీలలో అదనంగా 2100 MBBS సీట్లు, 1020 నర్సింగ్ సీట్లు పెరుగుతాయి.

(5) ప్రాధాన్యతా వైద్య కళాశాలలు :
- (17) కొత్త వైద్య కళాశాలలో, విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం & నంద్యాల వైద్య కళాశాలలు 2023-24 విద్యా సంవత్సరంలో MBBS అడ్మిషన్లు ప్రారంభించేందుకు (5) ప్రాధాన్యత వైద్య కళాశాలలుగా ఉన్నాయి. తదనుగుణంగా విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం & నంద్యాలలో 2023-24 విద్యా సంవత్సరంలో ఒక్కొక్క కాలేజీలో 150 (మొత్తం 750) MBBS అడ్మిషన్లు ప్రారంభించేందుకు NMC (నేషనల్ మెడికల్ కమిషన్) నుండి అప్రూవల్స్ పొందటం జరిగింది. రాజమండ్రి కోసం అప్రూవల్ త్వరలో రానున్నది.

ప్రస్తుత వైద్య కళాశాలలు మరియు అనుబంధ సంస్థలు పటిష్టపరచుట / నవీకరణ (రూ.3,820 కోట్లు) :

ప్రస్తుతం ఉన్న 11 వైద్య కళాశాలలన్నిటిని తాజా మార్గదర్శకాల ప్రకారం ఆధునీకరణ పనులు ప్రారంభించబడినవి. శ్రీకాకుళం, విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపూర్, కడప, కర్నూల్ వద్ద ఉన్న అన్ని ప్రస్తుత వైద్య కళాశాలలో మరియు VIMS & ప్రభుత్వ విక్టోరియా హాస్పిటల్, విశాఖపట్నం వద్ద ఉన్న 2 అనుబంధ సంస్థలలో పనులు క్షేత్రస్థాయిలో నిర్మాణంలో ఉన్నాయి.



కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పెందుర్తి



కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కొత్తపేట



కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అవనిగడ్డ



వైఎస్సార్ హెల్త్ క్లినిక్, సంబేపల్లి, వైఎస్సార్ జిల్లా.



వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్, కాకినాడ



ప్రైమరీ హెల్త్ సెంటర్

డా॥ బి. చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్, ఏపీఎంఎస్ఐడిసి

శ్రీమతి విడదల రజిని, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు

రాష్ట్రంలో పారిశ్రామికవృద్ధి పరుగులు పెడుతోంది. సుదీర్ఘ తీరప్రాంతం, అపారమైన సహజ వనరులు, మానవ వనరులకు తోడు అన్ని విధాలుగా సహకరించే రాష్ట్ర ప్రభుత్వం.. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌లో ఉండటంతో దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి కదలివస్తున్నాయి. ఈ నాలుగేళ్లలో అంబానీ, అదానీ, టాటా, బిర్లా, మిట్టల్, జిందాల్, భంగర్, భజాంకా, ఒబెరాయ్, దాల్మియా, సింఘ్వీ తదితర పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రానికి స్వయంగా వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు చేసుకున్నారు. సులభతర వాణిజ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా ఉండటంతో పాటు పెట్టుబడులను వాస్తవ రూపంలోకి తీసుకురావడం కూడా పారిశ్రామికవేత్తలను ఏపీవైపు వచ్చేలా చేస్తోంది.

- సాక్షి, అమరావతి



దూసుకెళ్తున్న పారి‘శ్రామికం’

లక్షలాది మందికి ఉపాధి..

సీఎం జగన్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.75,649.77 కోట్ల విలువైన పెట్టుబడులు వాస్తవ రూపంలోకి వచ్చాయి. ఇందులో 111 భారీ, మెగా యూనిట్లు రూ.56,534.53 కోట్ల పెట్టుబడులతో ఉత్పత్తి ప్రారంభించాయి. వీటి ద్వారా 73,876 మందికి ఉపాధి లభించింది. అంటే సగటున ఏడాదికి రూ.15,418 కోట్ల పెట్టుబడులతో ఉత్పత్తి మొదలయ్యింది. ఇందులో సీఎం జగన్ చేతుల మీదుగా రూ.13,766 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఆరు యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభమైంది. వీటి ద్వారా 15,040 మందికి ఉపాధి లభించింది. ఇవికాకుండా రూ.7,305 కోట్ల విలువైన కియా పరిశ్రమ వాణిజ్యపరమైన ఉత్పత్తిని కూడా సీఎం జగన్ 2019 డిసెంబర్ 5న ప్రారంభించారు. వీటికి అదనంగా ఎంఎస్ఎంఈ రంగంలో 1,52,558 కొత్త యూనిట్లు ఏర్పాటయ్యాయి. వీటి ద్వారా రూ.19,115.24 కోట్ల పెట్టుబడులు రావడంతో 13,63,706 మందికి ఉపాధి లభించింది. ఇవికాకుండా మరో 86 ప్రాజెక్టులకు సంబంధించిన రూ.2,35,125.60 కోట్ల పెట్టుబడులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవి కూడా వాస్తవ రూపంలోకి వస్తే 2,36,806 మందికి ఉపాధి లభించనుంది. వీటిలో రూ.35,672.28 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఏడు భారీ యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటి ద్వారా 7,015 మందికి ఉపాధి లభిస్తుంది.





నాలుగేళ్లలో వాస్తవ రూపంలోకి వచ్చిన రూ.75,649.77 కోట్ల పెట్టుబడులు

రాష్ట్ర ప్రభుత్వ కృషితో ఏపీ వైపు పారిశ్రామిక దిగ్గజాల చూపు

పెట్టుబడులతో ముందుకొచ్చిన అంబానీ, అదానీ, టాటా, బిర్లా, మిట్టల్, జిందాల్, బంగర్, భజాంకా, ఒబెరాయ్, దాల్మియా, సింఘ్వీలు

- ఇందులో భారీ, మెగా యూనిట్ల రూపేణా రూ.56,534.53 కోట్లు
- సగటున ఏటా రూ.15,418 కోట్లు- 13,63,706 మందికి ఉపాధి
- కొత్తగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం
- భోగాపురం, రామాయపట్నం వద్ద ఎయిర్‌పోర్టులు
- మూడు కారిడార్లలో పారిశ్రామిక పార్కుల అభివృద్ధి
- విశాఖ, అనంతపురంలో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు

ఐటీలో ఇన్ఫోసిస్, అమెజాన్, బీఈఎల్, రాండ్‌శాండ్ తదితర దిగ్గజ కంపెనీలు రాక

ఐటీలోనూ మేటి..

వైఎస్ జగన్ ప్రభుత్వ ప్రోత్సాహంతో పలు ఐటీ సంస్థలు విశాఖపట్నానికి తరలివచ్చి.. తమ కార్యాలయాలను ప్రారంభిస్తున్నాయి. 2019కు ముందు ఏపీలో ఐటీ కంపెనీల సంఖ్య 178 ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 372కు చేరింది. ఈ నాలుగేళ్లలో ఇన్ఫోసిస్, అదానీ డేటా సెంటర్, కంట్రోల్‌ఎస్ డేటా సెంటర్, రాండ్‌శాండ్, బీఈఎల్, అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్, టెక్ మహీంద్రా, డబ్ల్యూఎన్ఎస్, టెక్నోటాస్క్, టెక్‌బుల్ తదితర సంస్థలు రాష్ట్రంలో ఐటీ కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయి. వీటి ద్వారా 20,000 మందికి ఉపాధి లభిస్తోంది. కొత్తగా ఏర్పాటయ్యే ఐటీ కంపెనీల కోసం విశాఖలో ఐస్పేస్ బిజినెస్ పార్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. మరోవైపు ఈ ఏడాది మార్చిలో విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రూ.13,11,465 కోట్ల విలువైన 386 పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా 6.07 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.



పోర్టులు, హార్బర్లు.. పారిశ్రామిక పార్కులు

రూ.18,000 కోట్లతో ప్రభుత్వం కొత్తగా నాలుగు పోర్టులు(రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ వద్ద) నిర్మిస్తోంది. వీటి ద్వారా కనీసం లక్ష మందికి ఉపాధి లభించనుంది. మత్స్యకారులకు లబ్ధి చేకూర్చేలా రూ.3,700 కోట్లతో పది ఫిషింగ్ హార్బర్లతో పాటు 6 ఫిషింగ్ ల్యాండ్‌లను అభివృద్ధి చేస్తోంది. రాష్ట్రం నుంచి వెళ్తున్న మూడు పారిశ్రామిక కారిడార్ల(విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు, హైదరాబాద్–బెంగళూరు)లో రూ.11,753 కోట్లతో నక్కపల్లి, రాంబల్లి, కృష్ణపట్నం, కొప్పర్తి, చిత్తూరు సౌత్, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. కోవిడ్ సంక్షోభంలోనూ కొప్పర్తిలో వైఎస్సార్‌ఈఎంసీ, వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌లను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. విశాఖ, అనంతపురంతో పాటు కొప్పర్తి, ఓర్వకల్లు వద్ద లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేస్తోంది. కొత్తగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు రామాయపట్నం తెట్టు వద్ద మరో విమానాశ్రయం ఏర్పాటు చేస్తోంది.

ఇచ్చిన మాటే లక్ష్యంగా సుపరిపాలన

▶ మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు రాకముందే ఎమ్మెల్యేలను ప్రతి ఇంటికి పంపించే కార్యక్రమం చేపట్టారు. నాలుగేళ్ల పాలనతో ఇంటింటికి, మనిషి మనిషికి ఏం మేలు జరిగిందనే విషయాన్ని ఎమ్మెల్యేలు స్వయంగా వివరించడమే కాకుండా.. ప్రింట్ చేసిన పుస్తకాలను వారికి ఇచ్చి, ఆ మేలు జరిగిందా లేదా అని ధైర్యంగా అడిగి ప్రజల మద్దతు పొందుతున్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చినందునే ఎమ్మెల్యేలు ధైర్యంగా ప్రజల దగ్గరకు వెళ్లగలుగుతున్నారు. మరోపక్క వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో పరిపాలనలో సంస్కరణల ద్వారా విప్లవాత్మక మార్పులు తెచ్చారు. గ్రామ, వార్డు స్థాయికి పరిపాలనను, పథకాలను, పౌర సేవలను పారదర్శకంగా తీసుకెళ్లారు. తద్వారా గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.

రూ.3.02 లక్షల కోట్లు సాయం

గత నాలుగేళ్లలో అన్ని వర్గాలకు నవరత్నాల కింద డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 10.46 కోట్ల ప్రయోజనాల కోసం ఏకంగా రూ.3.02 లక్షల కోట్లు వ్యయం చేశారు. ఇందులో డీబీటీ ద్వారా 7.90 కోట్ల ప్రయోజనాలకు రూ.2.11 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు. నాన్ డీబీటీ ద్వారా 2.57 కోట్ల ప్రయోజనాల కింద రూ.91 వేల కోట్లు వ్యయం చేశారు. సంక్షేమంలో బీసీలకు సామాజిక న్యాయం జరిగింది. వెనుకబడిన వర్గాల వారు ఇన్నాళ్లు వెనుకబడిపోయే ఉన్నారు. జనాభాలో అత్యధికులుగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వాల్లో వారికి ఏ రంగంలో కూడా తగిన వాటా లభించలేదు. ఆఖరుకు దారిద్ర్య రేఖకు దిగువనున్న బీసీలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు కూడా గత ప్రభుత్వంలో నోచుకోలేదు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు.. దేశానికే బ్యాక్ బోన్ అంటూ పాదయాత్రతో పాటు ఎన్నికల ముందు నిర్వహించిన బీసీ సదస్సులో కొత్త నిర్వచనం చెప్పిన అప్పటి ప్రతిపక్ష నేత.. సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తన నాలుగేళ్ల పాలనలో అన్ని రంగాల్లో వారికి తగిన వాటా ఇచ్చారు. ఇళ్ల స్థలాల లబ్ధిదారుల్లో అత్యధికంగా 16.70 లక్షల మంది బీసీలే కావడం గమనార్హం.

- నాలుగేళ్లలో నవరత్నాలు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా బీసీలకు రూ.1,48,597 కోట్లు వ్యయం చేశారు. ఇందులో డీబీటీ ద్వారా రూ.99,681 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.48,916 కోట్లు వ్యయం చేశారు. నవరత్నాలు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఎస్సీలకు రూ.53,929 కోట్లు వ్యయంచేశారు. ఇందులో డీబీటీ ద్వారా రూ.34,963 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.18,966 కోట్లు వ్యయంచేశారు.
- నవరత్నాలు డీబీటీ నాన్ డీబీటీ ద్వారా ఎస్టీలకు రూ.15,114 కోట్లు వ్యయం చేశారు. ఇందులో డీబీటీ ద్వారా రూ.10,395 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.4,719 కోట్లు ఖర్చు చేశారు.
- నవరత్నాలు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మైనారిటీలకు రూ.18,960 కోట్లు వ్యయం చేశారు. ఇందులో డీబీటీ ద్వారా రూ.11,948 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.7,012 కోట్లు వ్యయం చేశారు.
- నవరత్నాలు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా కాపులకు రూ.26,634 కోట్లు వ్యయం చేశారు. ఇందులో డీబీటీ ద్వారా రూ.20,550 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.6,084 కోట్లు ఖర్చు చేశారు.





సాక్షి ఫ్యామిలీ
తాడేపల్లిగూడెం
మంగళవారం ॥ 30-5-2023

తొలి మహిళ


నిషా సోలంకి

పంటకు రక్షకురాలు

హర్యానాలో రైతులు ఇప్పుడు ప్రమాదకరమైన పురుగు మందుల పిచికారి నుంచి రక్షణ పొందుతున్నారు. దానికి కారణం నిషా సోలంకి. హర్యానాలో తొలి మహిళా అగ్రో డ్రోన్ పైలెట్ అయిన సోలంకి డ్రోన్ ద్వారా వేల ఎకరాల్లో సురక్షితంగా పురుగు మందులు చల్లడంలో రైతులకు సహాయం చేస్తోంది. 'ఆమె రాకతో మా శ్రమ చాలా తగ్గింది' అంటున్నారు రైతులు.

కొన్ని గెలుపు గాథలు విశేషంగా అనిపిస్తాయి. హర్యానాలో ఒకప్పుడు భ్రూణ హత్యలు ఎక్కువగా జరిగేవి. ఆడపిల్ల పుడితే గుట్టు చప్పుడు కాకుండా మట్టుబెట్టే విధానం ఉండేది. అప్పటి ఆ అఘాయిత్యాల వల్ల ఇప్పుడు యువకులకు వధువులు దొరకడం ఆ రాష్ట్రంలో కష్టంగా మారింది. పితృస్వామ్యాన్ని అధికంగా పాటించే అలాంటి చోట్ల ఒక అమ్మాయి సాంకేతిక రంగంలో రాణిస్తూ సేద్య రంగానికి సేవలు అందించడం విశేషం కాకుండా ఏమవుతుంది?

తొలి డ్రోన్ పైలెట్

30 ఏళ్ల నిషా సోలంకి తల మీదున్న క్యాప్‌పై 'పైలెట్' అని రాసి ఉంటుంది. అలా 'పైలెట్' అని పించుకోవడం నిషాకు ఇష్టం. హర్యానాలోని జజ్జర్‌కు చెందిన నిషా నాలుగో క్లాసు చదువుతున్నప్పుడు మొదటిసారి విమానం ఎక్కి కుటుంబంతో శ్రీనగర్ చూడ్డానికి వెళ్లింది. 'అప్పుడు అనుకున్నాను పైలెట్ కావాలని' అంటుంది నిషా. పెద్దయ్యి ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదవాలని అనుకుంది కాని కుదరలేదు. కర్నాల్‌లోని మహారాణా ప్రతాప్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఫార్మ్ మెషినరీ, పవర్ ఇంజనీరింగ్ కోర్సు చదువుతున్నప్పుడు మొదటిసారి డ్రోన్ ఉపయోగించి చెరకు పంటపై క్రిమి సంహారక మందులు చల్లడం గమనించింది. అగ్రి డ్రోన్ కూడా ఫార్మ్ మెషినరీ విభాగం కిందకే వస్తుంది కనుక నిషా అగ్రి డ్రోన్ ఎగరేయడం గురించి తెలుసుకుంది. ఇంకా మెరుగైన అవగాహన కోసం డి.జి.సి.ఎ. (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) నుంచి 'రిమోట్ పైలెట్ సర్టిఫికెట్ కోర్సు' చేసింది. దాంతో హర్యానాలోనే మొదటి మహిళా అగ్రి డ్రోన్ పైలెట్‌గా గుర్తింపు వచ్చింది. అందుకే ఆమె క్యాప్ మీద పైలెట్ అని ఉంటుంది.

స్త్రీలు తక్కువ కాదు

'భూమి మగవారి పేరున ఉంటుంది కనుక రైతులంటే పురుషులే అన్న భావన ఏర్పడింది. కాని స్త్రీలు చేసే కష్టం చిన్నది కాదు. స్త్రీలు అన్ని రకాల వ్యవసాయ పనులు చేయగలరు. వారికి ఈ రంగంలో సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలి. మా ఊరి వాళ్లకు నేను చేస్తున్న పని ఏమిటో అర్థం కావడానికి చాలా కాలం పట్టింది. ఇప్పుడు వారంతా నన్ను చూసి గర్వపడుతున్నారు. అమ్మాయిలు ఇలా ముందుకు రావడం చాలా బాగుందంటున్నారు' అంది నిషా.

తన భవిష్యత్తునే కాక రైతు భవిష్యత్తును కూడా పచ్చగా చేయగలిగిన ఇటువంటి యువతులే నవ భారత నిర్మాతలు.


డ్రోన్‌తో పర్యవేక్షణ

డ్రోన్‌తో అన్నీ ఉపయోగాలే

నిషా ఎగరేసే అగ్రి డ్రోన్ 25 కిలోల బరువు ఉంటుంది. ఇది 10 లీటర్ల పురుగు మందును ఏకకాలంలో స్ప్రే చేస్తుంది. 'నేను మొదటిసారి కురుక్షేత్రకు సమీపంలోని రైతులకు డ్రోన్ ద్వారా పురుగుమందు చల్లొచ్చని చూపడానికి వెళ్లాను. అక్కడున్న కొందరు కుర్రాళ్లు నన్ను ఆటపట్టించారు– ఈ అమ్మాయి ఈ మిషన్‌తో ఏం చేయగలదు అని. దీని బదులు సంప్రదాయక పద్ధతితో చేతి ద్వారా ఎరువు చల్లడం మేలని కామెంట్ చేశారు. కాని నేను డ్రోన్ ఎగరేసి పురుగు మందు చల్లాక వారు ఆశ్చర్యపోయి సారీ చెప్పారు. చాలా మెచ్చుకున్నారు' అంటుంది నిషా. 'డ్రోన్ ద్వారా పురుగు మందులు చల్లితే రైతులకు ఆరోగ్య రక్షణ ఉంటుంది. పురుగు మందుల చల్లడం వల్ల వచ్చే 50 శాతం జబ్బులు రావు. అదీగాక 200 లీటర్ల నీళ్లు కలిపి చల్లే పురుగు మందులను డ్రోన్ ద్వారా 10 లీటర్ల నీళ్లతో చల్లొచ్చు. నీరు మిగులుతాయి. డ్రోన్‌తో సమంగా స్ప్రే అయ్యి ఫలితం బాగుంటుంది. సమయం మిగులుతుంది. పని గంటలు తగ్గుతాయి. కూలీలు అక్కర్లేదు. ఎక్కువ ఎకరాలు ఉన్న రైతులు తప్పక డ్రోన్‌ను వాడాలి' అంటుంది నిషా.

బ్యూటిప్


గోరంత అందం

గోళ్లు విరగడం, పాడిబారి నిస్తేజంగా కనిపిస్తే ఆరోగ్యం పట్ల తప్పక శ్రద్ధ చూపించాలి. దాంతోపాటు ఈ జాగ్రత్తలూ తీసుకోవాలి.
- చేతులను సబ్బు లేదా లిక్విడ్‌తో శుభ్రపరుచుకున్నాక గోళ్లు పొడిబారినట్టుగా అనిపిస్తే తప్పక లోషన్‌తో మసాజ్ చేసుకోవాలి. దీంతో గోళ్ల చుట్టూ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.
- గోళ్లను స్నానానంతరం కట్ చేయడం మేలు. నీళ్లలో నానిన గోళ్లు గరుకుదనం తగ్గి, ట్రిమ్ చేయడం సులువు అవుతుంది.
- వెచ్చని నీళ్లలో కొద్దిగా ఉప్పు, అర టీ స్పూన్ నిమ్మరసం కలిపి గోళ్లు మునిగేలా చేతులను ఉంచాలి. పది నిమిషాల తర్వాత గోళ్ల చుట్టూ ఉన్న మురికిని తొలగించాలి. తర్వాత మంచినీళ్లతో కడిగి, తడి లేకుండా తుడిచి మాయిశ్చరైజర్ రాసుకోవాలి. నెయిల్ పాలిష్‌లో బేస్ కోట్ వేసుకుంటే గోళ్ల త్వరగా పాడవవు. అందంగానూ ఉంటాయి.



విజయ పథం


మీనాక్షి సుందరేశ్వర్‌లో...


ఖాకీ: ది బిహార్ చాప్టర్‌లో...


మోనిక షేర్‌గిల్

క్వీన్ ఆఫ్ కంటెంట్


స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లో సక్సెస్ అంటే సాధారణ విషయం కాదు. ఏ నిమిషానికి ఏ ట్రెండ్ వస్తుందో తెలియదు. అక్కడి ట్రెండ్ ఇక్కడ వర్కవుట్ అవుతుందో లేదో తెలియదు. సక్సెస్‌కు సవాలక్ష కారణాలు ఉంటాయి. అయితే అవేమీ చీకట్లో దాక్కున్నవి కావు. వెదుక్కుంటూ వెళితే ముందుకు వచ్చి పలకరిస్తాయి. మోనిక చేసిన పని అలా వెదుక్కుంటూ వెళ్లడమే! ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌గా ప్రయాణం మొదలు పెట్టిన మోనిక షేర్‌గిల్ 'వైస్ ప్రెసిడెంట్, కంటెంట్, నెట్‌ఫ్లిక్స్ ఇండియా' స్థాయికి చేరుకోవడం అదృష్టం కాదు...తాను పడిన కష్టం. ఆ కష్టమే మోనిక షేర్‌గిల్‌ను 'హై అండ్ మైటీ–50 పవర్‌ఫుల్' జాబితాలో చేర్చింది....

నెట్‌ఫ్లిక్స్ ఇండియా స్పీడ్ అందుకొని వ్యూ అవర్స్, రెవెన్యూ పెంచుకొని ప్రపంచస్థాయిలో సక్సెస్ సాధించింది. 'దీనికి కారణం?' అనే ప్రశ్నకు ఏకైక జవాబు నలభై తొమ్మిది సంవత్సరాల మోనిక షేర్‌గిల్.

మోనిక చొరవ వల్ల ఎంతో మంది ప్రతిభావంతులు వెలుగులోకి వచ్చారు. ప్రపంచానికి, ప్రతిభావంతులకు మధ్య 'నెట్‌ఫ్లిక్స్'ను వారధిగా మలచడంలో మోనిక ఘన విజయం సాధించింది.

నెట్‌ఫ్లిక్స్ కోసం కంటెంట్‌ను ఎంపిక చేసుకోవడంలో మోనిక అనుసరించే ప్రమాణాల విషయానికి వస్తే...క్రైమ్ షోలలోని సంచలన ధోరణి కనిపించదు. సబ్జెక్ట్‌లో ఉండే బలమే ప్రధాన ప్రమాణం అవుతుంది. దీనికి ఉదాహరణ ఆస్కార్ పురస్కారం గెలుచుకున్న డాక్యుమెంటరీ ఫిల్మ్... ది ఎలిఫెంట్ విష్పరర్స్.

''ఎంటర్‌టైన్‌మెంట్ బిజినెస్‌లో ఎప్పుడూ రిస్క్ పొంచి ఉంటుంది. ప్రేక్షకుల అభిరుచిని కచ్చితంగా పసిగట్టడం కష్టమే. కరోనా కల్లోల సమయం ప్రేక్షకుల ఆలోచనధోరణిలో మార్పు తీసుకువచ్చింది. కంటెంట్ విషయంలో తమ భాష, ప్రాంతానికి మాత్రమే పరిమితం కావడం లేదు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న కంటెంట్‌పై ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. 'ఏది నిజం? ఏది కల్పన?' అనే విషయంలో వారికి స్పష్టత ఉంది. వ్యాపార విజయం అనేది వారికి సంబంధం లేని విషయం. వారి దృష్టి మొత్తం కథ పైనే ఉంటుంది'' అంటున్న మోనిక విజయాల గురించి ఆనందించడమే కాదు నిరాశపరిచిన కంటెంట్ విషయంలో సమీక్ష చేసుకోవడంలో ముందుంటుంది.



రొమాంటిక్ హిందీ–కామెడీ ఫిల్మ్ 'మీనాక్షి సుందరేశ్వర్' నిరాశపరిచింది. దీనికి కారణం సరియైన నటీనటులను ఎంపిక చేసుకోకపోవడం. కథ సరిగ్గా ఉండగానే సరిపోదు కాస్టింగ్ కూడా సరిగ్గా ఉండాలని, ఎక్కడా రాజీపడకూదనే గుణపాఠాన్ని ఆ చిత్రం నుంచి నేర్చుకుంది మోనిక.

పోస్ట్–పాండమిక్ ఆడియెన్స్ ఇంటర్నేషనల్ స్టోరీలను ఇష్టపడుతున్నారు. జర్మన్ షో 'డార్క్' మనదేశంలో హిట్ కావడం దీనికి నిదర్శనం. ఆ సమయంలో...

'వేరే దేశం కథలు మన దగ్గర విజయం సాధించినప్పుడు, మన దేశంలోని ఒక ప్రాంతానికి చెందిన కథలు మరొక ప్రాంతంలో ఎందుకు విజయం సాధించవు' అంటూ ఆలోచన చేసింది మోనిక. తాను నమ్మింది 'కాంతార' హిందీ వెర్షన్ విజయంతో నిజం అయింది.

సక్సెస్ ముఖ్యమే కాని వేలం వెర్రి జోలికి వెళ్లదు మోనిక. 'కొరియన్ భాషలో గ్లోబల్ బ్రేక్ ఔట్ షోలు ఉన్నాయి. అలా మనం కూడా సాధించాలి అనుకున్నంత మాత్రాన అది సాధ్యపడదు. ఆ షోలో ఉన్న వినూత్నమైన ఐడియా, దాని చుట్టూ ముడిపడి ఉన్న ఎన్నో అంశాలు గ్లోబల్ బ్రేక్‌ఔట్‌కు కారణం కావచ్చు. మనదైన ఆలోచన చేసి విజయం సాధించాలిగానీ ఫలాన షోలాగా ఉండాలి అని ప్రయత్నిస్తే విజయం మాట ఎలా ఉన్నా నిరాశ మాత్రమే మిగులుతుంది. ర్యాట్ రేస్ ఇష్టపడను. ఆ రేసులో పడితే ఆయాసమే మిగులుతుంది తప్ప ఆలోచన మిగలదు' అంటోంది మోనిక.

కొంతకాలం క్రితం ట్రెండ్స్‌కు నిర్దిష్టమైన టైమ్ అంటూ ఉండేది. అర్థం చేసుకోవడానికైనా, అందిపుచ్చుకోవడానికైనా అది బాగా సరిపోయేది. కాని ఇప్పటి పరిస్థితి వేరు. ట్రెండ్స్ వేగంగా మారుతున్నాయి. ఒక దేశంలో ట్రెండ్‌గా ఉన్నది ఇక్కడ వర్కవుట్ అవుతుందో లేదో తెలియదు....ఇలాంటివి ఎన్నో దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళుతుంది మోనిక షేర్‌గిల్. అందుకే ఆమె పేరు ముందు 'క్వీన్ ఆఫ్ కంటెంట్' అనే విజయధ్వజం రెపరెపలాడుతోంది.

పాడి పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు...
మొలకల దాణా మేలు!



మేత బలహీనంగా ఉంటే పశువులు బలహీనంగా మారుతాయి. పశువులకు పోషకవంతమైన దాణా ఇవ్వనప్పుడు, అవి బరువు తగ్గుతాయి. తక్కువ పాలు ఇస్తాయి. వాటి పాలలో కొవ్వు తగ్గుతుంది. రెండు వారాల్లోనే జుట్టు రంగు కోల్పోయి చర్మవ్యాధుల బారిన పడతాయి. నాణ్యమైన మేత అందని ఆవులు తక్కువ ఈతలు ఈనుతాయి. వాటి దూడలకూ సులభంగా వ్యాధులు వస్తాయి.

మొలకల్లో ఎక్కువ పోషకాలు

ధాన్యాలను తగినంతగా నీటిలో నానబెడితే మొలకలు వస్తాయి. ఇంకొంచెం పెరిగితే మారాకు వేస్తాయి. విత్తనం బరువు మొలకెత్తిన తర్వాత నీటిని గ్రహించడం వల్ల రెట్టింపు అవుతుంది.

సాధారణ ధాన్యాల కంటే మొలకెత్తిన ధాన్యం సులభంగా జీర్ణమవుతుంది. మొలకెత్తడం వల్ల ధాన్యాలలోని పిండి పదార్థం అంతా చక్కెరగా మారుతుంది. జీర్ణశక్తిని పెంచడానికి సహాయపడే అనేక రకాల ఎంజైమ్‌లు మొలకల్లో ఉంటాయి. మొలకెత్తడం వల్ల ధాన్యాలలో ఖనిజాలు, విటమిన్లు, ప్రొటీన్లు ఎక్కువగా లభిస్తాయి.

ఏ ధాన్యం మొలకలైనా పెట్టొచ్చు

అందుబాటులో ఉన్న గోధుమలు, బార్లీ, ఓట్స్ లేదా మొక్కజొన్న వంటి ఏ ధాన్యాలనైనా మొలక కట్టి పశువులకు తినిపించవచ్చు. పాడి పశువులు బలహీనంగా ఉన్నప్పుడు లేదా తక్కువ పాలు ఇస్తున్నాయనుకున్నప్పుడు వాటికి సోయాబీన్స్, బఠానీలు, పెసలు వంటి పప్పుధాన్యాల మొలకలు కూడా ఇవ్వవచ్చు.

మొలక కట్టడానికి నాణ్యమైన విత్తనాలను వాడండి. విరిగిన లేదా నలిగిన విత్తనాలను ఎప్పుడూ ఉపయోగించవద్దు. ఎందుకంటే అవి సరిగ్గా పెరగవు. చేతితో కోతకోసి నూర్చిన విత్తనాల మొలక శాతం ఎక్కువగా ఉంటుంది.

విత్తనాలను శుభ్రమైన నీటితో కడిగి ప్లాస్టిక్ టబ్‌లో పోయాలి. నీటిలో తేలిన తాలు గింజలను తీసివేయండి. అవి మొలకెత్తవు. మొలకెత్తిన గింజలపై బూజు పెరగకుండా ఉండేందుకు సగం చారెడు ఉప్పు వేసి, గింజలను సుమారు 12 గంటల పాటు నానబెట్టాలి. 12 గంటల తర్వాత నీటిని తీసివేసి, విత్తనాలను శుభ్రమైన గోనె సంచిలో లేదా నూలు గుడ్డ సంచిలో పోసి, మూతి గట్టిగా కట్టేయండి. దాన్ని నీడలో లేదా ఇంట్లో ఉంచండి. వేడి వాతావరణంలో, విత్తనాలు మొలకెత్తడానికి సుమారు 16 నుంచి 18 గంటలు పడుతుంది. చల్లని వాతావరణంలో 24 గంటల కంటే ఎక్కువ సమయం పడుతుంది. గోనె సంచి లేదా నూలు వస్త్రాన్ని వాడిన తర్వాత ప్రతి సారీ ఉతికి ఎండలో ఆరబెట్టండి.

గింజల నుంచి 1 లేదా 2 సెంటీమీటర్ల పొడవున తెల్లటి మొలకలు బయటకు వచ్చిన తర్వాత, వాటిని ఉపయోగించవచ్చు. ఒక పాడి ఆవుకు అర కిలో లేదా 4–5 గుప్పిళ్ల మొలకెత్తిన గింజలను ఇతర దాణాతో రోజుకు ఒకసారి తినిపించండి.

మేలకలు, గొర్రెలు, కోళ్లకు కూడా..

పాడి ఆవులు, గేదెలకే కాదు. ఇతర పశువులకు కూడా మొలకలు పెట్టొచ్చు. మేక లేదా గొర్రెకు వారానికి రెండుసార్లు ఒకటి లేదా రెండు గుప్పిళ్ల మొలకలు తినిపించవచ్చు. 10 కోళ్లకు రోజుకు ఒకసారి ఒక గుప్పెడు మొలకలు వెయొచ్చు.

ఈ అంశంపై తెలుగు/ఆంగ్ల వీడియోను www.accessagriculture.org లో చూడొచ్చు.

జూన్‌లో పల్నాడు జిల్లాలో చిన్న శోధాయాత్ర

పల్నాడు జిల్లా వినుకొండ ప్రాంతంలో మారుమూల గామాల్లో రైతులు, గిరిజనులు, మహిళల సంప్రదాయ విజ్ఞానం,సృజనశీలతపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడానికి జూన్ 23 నుంచి 25 వరకు పల్లెసృజన స్వచ్ఛంద సంస్థ చిన్న శోధా పాదయాత్ర నిర్వహించనుంది. వినుకొండ సమీపంలోని కొండ్రముట్ల గ్రామం నుంచి 23న ప్రారంభమై 25న మెల్లవాగు గ్రామంలో ముగుస్తుంది. గ్రామీణ సృజనాత్మకపై ఆసక్తిగల ఔత్సాహికులు ఎవరైనా ఈ యాత్రలో పాల్గొనవచ్చు. రూ. 500 చెల్లించి పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పల్లెసృజన అధ్యక్షులు బ్రిగేడియర్ పి. గణేశం (98660 01678) తెలిపారు. వివరాలకు.. 99666 46276, 89199 03118.

సాగుబడి
మృగశిర కార్తె : జూన్ 8 నుంచి

దున్నకుండానే మొక్కజొన్న, వేరుశనగ!

- డబుల్ వీల్ మార్కర్ పరికరంతో జీరో టిల్లేజి పద్ధతిలో విత్తుకుంటున్న ఉత్తరాంధ్ర రైతులు
- తక్కువ శ్రమతో పాటు సమయం, ఖర్చు ఆదా కావడం.. నెల రోజుల పంట కాలం కలిసి రావటంతో డబుల్ వీల్ మార్కర్‌కు ప్రాచుర్యం
- మహిళా రైతులకు అనుకూలమైన ఆవిష్కరణ కావటం మరో విశేషం

దుక్కి దున్నకుండానే మొక్కజొన్న సాగు(జీరో టిల్లేజి) పద్ధతి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఇటీవల చాలా ప్రాచుర్యం పొందింది. దీనికి ఏకైక కారణం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అందుబాటులోకి తెచ్చిన 'డబుల్ వీల్ మార్కర్' (రెండు చక్రాలతో రంధ్రాలు వేసే పరికరం). సార్వా(ఖరీఫ్)లో వరి సాగు చేసిన భూముల్లో దుక్కి దున్నకుండా ఈ పరికరంతో రైతులు సులభంగా నేలపై రంధ్రాలు చేసి విత్తనాలు వేసుకుంటున్నారు. వరి కోసిన తర్వాత తక్కువ సమయంలోనే మొక్కజొన్న విత్తుకోవడానికి ఈ పరికరం రైతులకు ఎంతో ఉపయోగ పడుతోంది. నాలుగేళ్ల క్రితం ఈ పరికరం తొలుత అందుబాటులోకి వచ్చింది. సార్వా వరి తర్వాత మొక్కజొన్న పంటను వరుసగా మూడు దఫాలు సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్న రైతులు ఉత్తరాంధ్రలో ఉన్నారు. వరుసల మధ్య దూరం తగ్గించుకునే చిన్న మార్పు చేసుకొని దుక్కిలేని పద్ధతిలో వేరుశెనగ విత్తుకోవడానికి కూడా ఈ పరికరం ఉపయోగపడుతోందని రైతులు సంతోషిస్తున్నారు.

నెల కాలం కలిసి వస్తుంది!

తొలకరి వరి చేను కోసిన తరువాత పొలంలో వరి కొయ్యకాళ్లలో దుక్కి దున్నకుండానే పదును చూసుకుని డబుల్ వీల్ మార్కర్‌ను నడిపి మొక్కజొన్న విత్తనాలు నేరుగా విత్తుకోవాలి. ఈ విధానంలో రైతులకు దుక్కి ఖర్చులు ఆదా అవ్వటమే కాకుండా నెల రోజుల పంట కాలం కలిసి వస్తుంది. మొక్కజొన్న సాగు ప్రారంభమైన తొలినాళ్లలో శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలో రైతులకు కొయ్యతో గాని, కొయ్యతో చేసిన పెగ్ మార్కర్ అనే పరికరంతో గాని వరి మాగాణిల్లో నేరుగా రంధ్రాలు చేసి మొక్కజొన్న విత్తనాలు విత్తేవారు. పెగ్ మార్కర్ పరికరాన్ని ఉపయోగించేటప్పుడు ఎక్కువ శ్రమ, ఎక్కువ సమయం వృథా అవుతుండేది. మగ కూలీలు మాత్రమే పెగ్ మార్కర్‌ను ఉపయోగించేవారు.


డబుల్ వీల్ మార్కర్
డబుల్ వీల్ మార్కర్ పరికరాన్ని భుజంపై పెట్టుకొని తీసుకువెళ్లొచ్చు
డబుల్ వీల్ మార్కర్‌ను ఉపయోగిస్తున్న మహిళా రైతు హైమావతి
డబుల్ వీల్ మార్కర్‌తో మొక్కజొన్న సాగుకు తన పొలంలో రంధ్రాలు వేస్తున్న రైతు ఎల్. సత్యనారాయణ. (పక్కన) డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి హరిబాబు.
డబుల్ వీల్ మార్కర్ డిజైన్

తుది రూపుదిద్దిన సత్యనారాయణ

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ రూపొందించిన డబుల్ వీల్ మార్కెర్‌కు రైతు లంకలపల్లి సత్యనారాయణ (83741 02313) మార్పులు చేసి బరువు తగ్గించి 2019లో తుది రూపుదిద్దారు. సత్యనారాయణ వ్యవసాయం చేస్తూనే వెల్డర్‌గా పనిచేస్తున్నారు. ఆ అనుభవంతో సులభంగా ఒక వ్యక్తి తన పొలానికి భుజాన వేసుకొని తీసుకువెళ్లేందుకు వీలుగా డబుల్ వీల్ మార్కర్ పరికరాన్ని మార్చారు. మొదట తన పొలంలో ఉపయోగించి సంతృప్తి చెందిన తర్వాత, తానే తయారు చేసి రూ. 2,900కు ఇతర రైతులకు అందిస్తున్నారు. 2021 రబీ నాటికి రణస్థలం మండలంలో రైతులకు 85 డబుల్ వీల్ మార్కర్లను ఇచ్చారు. ఆ తర్వాత రైతుల్లో ఇది ప్రాచుర్యంలోకి వచ్చింది.

మొక్కజొన్నతో పాటు వేరుశనగ

మొక్కల మధ్య 20 సెం.మీ. దూరం, వరుసల మధ్య 60 సెం.మీ.ల దూరంలో డబుల్ వీల్ మార్కర్‌తో రంధ్రాలు చేసి దుక్కి చేయకుండానే మొక్కజొన్న విత్తుకోవచ్చు. అదేవిధంగా వేరుశనగ విత్తుకోవడానికి మార్కర్‌లో స్వల్ప మార్పు చేసుకోవాల్సి ఉంటుంది. మొక్కల మధ్య 20 సెం.మీ. దూరం, వరుసల మధ్య 40 సెం.మీ.ల దూరంలో వేరుశనగ విత్తుకోవాలి.

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో గత రబీలో వరి కోసిన 48,146 ఎకరాల్లో దున్నకుండా డబుల్ వీల్ మార్కర్‌తో మొక్కజొన్నను సాగు చేశారు. 18 మండలాల్లో సుమారు 25 లక్షల వ్యంతో మండలానికి 40 చొప్పున 720 పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ తెలిపింది. ఈ పరికరాలన్నీ ఎల్. సత్యనారాయణ తయారు చేసి ఇచ్చినవే.

సమాన దూరంలో విత్తనాలు నాటడం వలన గాలి, వెలుతురు ధారాళంగా సోకి, పంటలకు పురుగులు, తెగుళ్ల బెడద తక్కువగా ఉంది. చేను ఏపుగా పెరిగి సాధారణ పద్ధతిలో కంటే జీరోటిల్లేజ్ పద్ధతిలో మేలైన దిగుబడులు నమోదు అవుతుండటం విశేషం. మహిళలు ఉపయోగించడానికి డబుల్ వీల్ మార్కర్ అనువుగా ఉండటం మరో విశేషం. మహిళా రైతులకు, ముఖ్యంగా చిన్న, సన్నకారు ఒంటరి మహిళా రైతులకు ఈ ఆవిష్కరణ ఎంతో ఉపయోగకరంగా ఉంది.

2016 నుంచి ప్రయోగాలు

కూలీల ఖర్చు, శ్రమ తగ్గించుకుంటూ మొక్కజొన్న, వేరుశెనగ పంటలను దుక్కి దున్నకుండా నేరుగా ఎలా విత్తుకోవాలనే అంశంపై డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి హరిబాబు (84999 28483) 2016 నుంచి అనేక ప్రయోగాలు చేసి ఎట్టకేలకు సఫలీకృతులయ్యారు. తొలుత ఒక చక్రం ఉన్న మార్కర్‌ను, తర్వాత ఐదు చక్రాల మార్కర్లను డిజైన్ చేసి రైతులకు అందించారు. వీటితో సరైన ఫలితాలు రాకపోవడంతో డబుల్ వీల్ మార్కర్‌ను డిజైన్ చేశారు. ఇది రైతులకు ఉపయోగకరంగా ఉండటంతో మంచి స్పందన వచ్చింది. ఆముదాలవలసలోని ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచనల మేరకు ఉక్కుతో రెండు చక్రాల మార్కర్ (డబుల్ వీల్ మార్కర్) పరికరం దిద్దుకుంది.

– గంగి నాగరాజు,
సాక్షి, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా

క్లుప్తంగా

కలెక్టరేట్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం

ఏలూరు(మెట్రో): తన సమస్యకు పరిష్కారం లభించడం లేదంటూ ఓ మహిళ కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పురుగుల మందు తాగడంతో బంధువులు వెంటనే ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం వెలమపేటకు చెందిన కొప్పిశెట్టి నాగరత్నానికి ఇంటి స్థలం లేకపోవడంతో 8 ఏళ్ల క్రితం అప్పటి ప్రజా ప్రతినిధులు స్థలం కేటాయించారు. ఆ స్థలం అప్పటికే దొనేపూడి సూరిబాబు, దమయంతిలకు కేటాయించగా.. వారిద్దరూ మరణించడం, వారికి వారసులు లేకపోవడంతో ఆ స్థలం ఖాళీగా ఉండేది. దాంతో నాగరత్నానికి కేటాయించారు. ఆమె ఇల్లు నిర్మించుకునేందుకు బేస్‌మెంట్ వేసింది. ఏప్రిల్ 22న అమలాపురానికి చెందిన ఓ వ్యక్తి వచ్చి స్థలం తన అత్తదని, ఖాళీ చేయాలని బెదిరించాడు. సమస్యపై స్పందనలో నాగరత్నం ఫిర్యాదు చేసింది. ఈ లోగా సదరు వ్యక్తి జేసీబీతో నాగరత్నం వేసిన బేస్‌మెంట్‌ను, ఇల్లును తొలగించాడు. సోమవారం స్పందనలో ఫిర్యాదుచేసేందుకు వచ్చిన నాగరత్నం కలెక్టర్‌కు సమస్యను వివరించి, అనంతరం బయటకు వచ్చి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స పొందుతున్న ఆమెను ఆర్డీవో పెంచల కిషోర్, తహసీల్దార్ స్లీవజోజి పరామర్శించారు. సమస్య పరిష్కరిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

ఆర్టీసీ బస్సులో బంగారం చోరీ


జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నుంచి తెలంగాణ రాష్ట్రం భద్రాచలం వెళుతున్న భద్రాచలం డిపో బస్సులో ప్రయాణికుల నుంచి ఒక మహిళ బంగారాన్ని కాజేసింది. జంగారెడ్డిగూడెం డిపో నుంచి బస్సు బయలుదేరిన కొద్ది నిమిషాలకే బంగారం పోయిన విషయం ప్రయాణికులు గుర్తించారు. దీంతో డ్రైవర్ బస్సును పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రయాణికులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో అంజలి ప్రసన్నకు చెందిన రెండు కాసుల బంగారు తాడు, లక్ష్మీలావణ్య నుంచి మరో రెండు కాసుల బంగారు చైన్ చోరీకి గురైంది. దీంతో అనుమానితులైన ఇద్దరు మహిళలను పోలీసులు తనిఖీ చేయగా, ఒక మహిళ నుంచి రెండు కాసుల బంగారు తాడు గుర్తించారు. ఆ బంగారు తాడు అంజలి ప్రసన్నదిగా గుర్తించి ఆమెకు అప్పగించారు. మిగిలిన బంగారు ఆభరణం గురించి పోలీసులు విచారిస్తున్నారు.

గోపాలరెడ్డికి మ్యాజిక్ మాస్టర్ అవార్డు

తణుకు టౌన్: తేతలి జెడ్పీ హైస్కూల్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, మెజీషియన్ బీఎం గోపాలరెడ్డికి సికింద్రాబాద్‌లోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, సూర్యచంద్ర ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మ్యాజిక్ మాస్టర్ అవార్డు ప్రదానం చేశారు. ఈ మేరకు ఆయన వివరాలు తెలిపారు. ఈ నెల 28న సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో 2023 సంవత్సరానికి తనకు ఈ అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. అవార్డు ప్రదానోత్సవంలో ఏసీపీ రామ్‌దాస్ తేజ, రిటైర్డ్ జడ్జి బీ మధుసూదన్, సీనియర్ జర్నలిస్ట్ పల్లె మోహన్‌చంద్ర, డాక్టర్ బీఎల్ఎన్ రాజు నుంచి అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

సంక్షేమ పాలనకు నాలుగేళ్లు

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ పాలన
- నవరత్నాల అమలుతో పేదల జీవితాలల్లో వెలుగులు
- ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా సంక్షేమ పథకాలు



భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 30 తేదీ నాటికి విజయవంతంగా నాలుగేళ్లు పూర్తిఅయ్యాయి. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఈ నాలుగేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజారంజక పాలన చేశారు. ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను సంక్షేమ క్యాలెండర్‌గా ఏడాదిలో ప్రతి నెలలో అమలు చేస్తూ ప్రజాభిమాన్ని చూరగొన్నారు.

చిత్తశుద్ధితో నవరత్నాలు అమలు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రజలు కష్టాలు చూసి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు నాలుగేళ్లల్లో క్రమం తప్పకుండా అమలు చేశారు. అమ్మ ఒడి పథకం నుంచి రైతు భరోసా వరకు 9 రకాల పథకాలను ఏటా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారు. సంక్షేమ పథకాల లబ్ధి పారదర్శంగా లబ్ధిదారులకు చేరడం కోసం బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలో పలు రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న వైఎస్ జగన్ నేడు దేశంలోనే ఉత్తమ సీఎంగా ప్రశంసలు అందుకుంటున్నారు.

ఆరోగ్యం, విద్య, గూడుకు ప్రాధాన్యం

ప్రజలు ఆర్యోగానికి భరోసాగా ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడంతో పాటు వైద్యం పొందిన వారికి విశ్రాంతికి ఆసరా ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారు. పేదరికాన్ని తరిమికొట్టే శక్తి విద్యకు మాత్రమే ఉందని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అమ్మ ఒడి పథకం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, విద్యా కానుక, విద్యాదీవెన పథకాలు అమలు చేస్తూ వారిని ఉచితంగా చదివిస్తున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడు ద్వారా అభివృద్ధి చేస్తున్నారు. పేదవాడి సొంతి కల తీర్చడానికి ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించి ఇస్తున్నారు. ఈ పథకాల కోసం రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు.

సచివాలయ వ్యవస్థకు నాంది

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శంగా చేరడానికి, అలాగే ప్రభుత్వ పాలన, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ఇంటి గడప వద్దకే చేరేలా సచివాలయం, వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారు. చరిత్రలో ఎప్పుడు లేనట్టుగా ప్రజలు అన్ని సౌకర్యాలను వారి గ్రామం, వార్డులోనే పొందేలా గొప్ప వ్యవస్థను సీఎం వైఎస్ జగన్ తీసుకువచ్చారు. నాలుగేళ్లుగా సచివాలయం, వలంటీర్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోంది.

అభివృద్ధికి పెద్దపీట

వైఎస్ జగన్ ప్రభుత్వం ఈ నాలుగేళ్లల్లో ప్రజలకు సంక్షేమ పథకాలకు అమలు చేస్తూనే మరో పక్క అభివృద్ధికి సైతం పెద్దపీట వేసి గ్రామాల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి పనులు చేపట్టింది. గ్రామాల్లో రైతు భరోసా, సచివాలయం, హెల్త్ క్లినిక్ తదితర వాటికి పక్కా భవనాలను నిర్మించింది. నాడు – నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను, ఆస్పత్రులను అభివృద్ధి చేసింది.

జిల్లాలో నాలుగేళ్లుగా అమలు చేసిన కొన్ని సంక్షేమ పథకాలు తీరు ఇలా..

పథకం	లబ్ధిదారులు	ఇప్పటివరకు నిధుల ఖర్చు
రైతు భరోసా	1.36 లక్షల మంది	రూ.139.93 కోట్లు
అమ్మ ఒడి	4.32 లక్షలు	రూ.648.036 కోట్లు
చేయూత	2.079 లక్షలు	రూ.389.68 కోట్లు
డ్వాకా రుణమాఫీ	2.4 లక్షలు	రూ.533.90 కోట్లు
నాడు – నేడు	1168 (రెండుఫేజ్‌లు)	రూ.181.95 కోట్లు
జగన్న విద్యాదీవెన	43790 మంది	రూ.295.75 కోట్లు
ఆరోగ్యశ్రీ	2.17 లక్షలు మంది	రూ.453.86 కోట్లు
ఆరోగ్యశ్రీ ఆసరా	62,812 మంది	రూ.36.096 కోట్లు
పెన్షన్	2.20 లక్షల	రూ.2,880 కోట్లు
ఇళ్లు	70,938 ఇళ్లు మంజూరు	రూ 397.50 కోట్లు

రైతు భరోసా, సచివాలయం, హెల్త్ క్లినిక్‌ల కోసం నిర్మించిన భవనాలకు రూ. 455.56 కోట్లు

మూడేళ్లు రైతు భరోసా లబ్ధి పొందా



వైఎస్ జగన్ ప్రభుత్వంలో గత మూడేళ్లుగా రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందుతోంది. రైతు భరోసాతో పాటు పంటకు మద్దతు ధర, బీమా ఇలా అన్ని ఈ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో నాకు అందించింది. రైతులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలా అదుకుంటున్నారు.

– కోమటి రాంబాబు, రైతు, తాడేరు, భీమవరం మండలం

మూడుసార్లు డ్వాక్రా రుణమాఫీ అందింది



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత డ్వాక్రా రుణమాఫీ మూడు దఫాలుగా రూ.54 వేలు ఇప్పటివరకు నా బ్యాంక్ ఖాతాలో జమైంది. అలాగే సున్నా వడ్డీ రూ.10,800 కూడా వచ్చింది. పిల్లలకు అమ్మ ఒడి తదితర పథకాల వల్ల నాలుగేళ్లలో లబ్ధి పొందాను.

– బి.దుర్గా డ్వాక్రా లబ్ధిరాలు భీమవరం

చేయూత పథకం ఆదుకుంది



ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాకు మూడు సార్లు చేయూత కింద రూ.18,750 చొప్పున రూ.56,250 లబ్ధి పొందా. 45 ఏళ్ల నిండిన మా లాంటివారికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకం ఎంతో ఆసరాగా ఉంది. వ్యాపార, కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది.

– సీహెచ్ వరలక్ష్మి, చేయూత లబ్ధిదారులు, భీమవరం

గ్రామాలు అభివృద్ధి చెందాయి



వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్లలో మా గ్రామానికి ఎప్పుడూ లేనివిధంగా రైతు భరోసా, సచివాలయం, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పక్కా భవనాలు నిర్మించారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైయిన్లు నిర్మాణం జరిగి అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయి.

– వీరవల్లి శ్రీనివాస్, సర్పంచ్, తోకలపూడి, వీరవాసరం మండలం

జగన్ పాలనలో విద్య, వైద్యానికి పెద్దపీట

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



ముదునూరులో పీహెచ్‌సీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, చిత్రంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: విద్య, వైద్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. ముదునూరులో రూ.1.46 కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీ నూతన భవనాన్ని ఆయన కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యాభివృద్ధిపై ప్రత్యేక విజన్ ఉన్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దేశ చరిత్రలో పాలనా పరమైన సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా చేస్తున్న నాడు– నేడు పనులు దేశానికే ఆదర్శమన్నారు. ప్రతిపక్షాలు జగనన్న చేసిన పనిని మెచ్చుకోలేక పచ్చపత్రికలలో ఇష్టం వచ్చినట్లు విషప్రచారం చేస్తున్నాయన్నారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజల కోసం ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రవేశపెట్టి పరిపాలనలో సీఎం జగన్ నూతన ఒరవడి సృష్టించారన్నారు. సబ్ కలెక్టర్ సూర్యతేజ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డీపీవో జీవీకే మల్లికార్జునరావు, డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్వీ రమణ, పూజిత, ఎంపీపీ హైమావతి, సర్పంచ్ ధాన్యలక్ష్మి, ఎంపీటీసీ కొప్పిశెట్టి నాగ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారానే గ్రామ స్వరాజ్యం

పెంటపాడు: గ్రామ స్వరాజ్యం సచివాలయాలతోనే సాధ్యమని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ముదునూరులో సోమవారం జగనన్న ఇళ్ల కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆర్డీఓ సూర్యతేజతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఒక్కో గ్రామంలో సచివాలయం, రైతుభరోసా, ఆరోగ్యకేంద్రం, ఇతర కట్టడాల కోసం లక్షలాది నిధులు అందించి ప్రజలకు సేవలందిస్తున్న జగనన్నను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న జగనన్నను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భావన ధాన్యలక్ష్మి, ఎంపీపీ దాసరి హైమావతి, పార్టీ నాయకులు కైగాల శ్రీనివాస్, గుండుమోగుల సాంబయ్య, సొసైటీ అధ్యక్షుడు బూరాడ శ్రీనివాస్, పంచాయతీరాజ్ డీఈ వేణుగోపాల్, ఏఈ ఉన్నమట్ల నవీన్ పాల్గొన్నారు.

భూమాతకు వందనం.. గిరి సీమల్లో సంబురం



భూదేవి పండుగ సందర్భంగా రేల నృత్యాలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

- తొలకరి వేళ వైభవంగా భూదేవి పండుగ
- వర్షాలతో కరుణించమని గిరిపుత్రుల పూజలు
- రేపు ఐటీడీఏ క్వార్టర్స్‌లో నిర్వహణకు ఏర్పాట్లు
- జూన్ మొదటివారంలో గిరిపల్లెల్లో ఆధ్యాత్మిక శోభ

బుట్టాయగూడెం: తొలకరి పలకరించేళ.. పచ్చని ఆ గిరి సీమల్లో ఏరువాకకు సిద్ధమైన రైతన్న నాగలి పట్టే వేళ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. భూమాతను కరుణించ మంటూ.. పంట సిరులు కురుపించమంటూ భూదేవి పండుగను వైభవంగా జరుపుకుంటారు. ఆదివాసి గిరిపుత్రులంతా కలిసి పుడమి తల్లికి వందనాలు సమర్పిస్తారు. ఆనందోత్సాహాల మధ్య భూదేవికి ప్రణమిల్లుతారు. వర్షాలు కురుపించమని పూజలు చేస్తారు. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో ఈ భూదేవి పండుగను రెండు రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా వైభవంగా గిరిజనులు జరుపుకుంటారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా ఈ భూదేవి పండుగను మండలంలోని క్రిష్టాపురం, బూసరాజుపల్లి సమీపంలో ఉన్న ఐటీడీఏ ఉద్యోగుల క్వార్టర్స్‌లో ఈ నెల 31న నిర్వహించేందుకు పెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు.

అంబరాన్నంటేలా.. ఆచార వ్యవహారాలు, పద్ధతులు, కట్టుబాట్లకు ఆలవాలం గిరిపుత్రుల జీవితం. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న ఆదివాసీలు వారి సంస్కృతి, సంప్రదాయాల్ని ప్రాణంగా కాపాడుకుంటూ భావితరాలకు అందిస్తున్నారు. వాటిలో ముఖ్యమైనది భూదేవి పండుగ ఒకటి. వర్షాలు కురిసే సమయంలో విత్తనాలు నాటే వేళ గిరిజనులు అత్యంత వైభవంగా భూదేవి పండుగను జరుపుకుంటారు. ఇది ఊరు పండుగ. గ్రామంలోని ప్రతి ఒక్కరూ పండగలో పాల్గొంటారు.

బావా మరదళ్ల సరసాలు

భూదేవి పండుగ జరుపుకున్న తర్వాత వ్యవసాయ పనులను ప్రారంభిస్తారు. పనులకు ముందు పండుగను తొలకరికి ముందు వైభవంగా జరపుకోవడం సంప్రదాయం. పండుగ సమయాల్లో మహిళలు రేలపాటలతో నృత్యాలు చేస్తారు. బావా మరదళ్ల సరసాలు ఈ పండుగలో సందడి చేస్తాయి.

పేడ నీళ్లు చల్లుకుంటూ

పండుగ సందర్భంగా మొదటి రోజు నాటిన ఇరక కొమ్మ దగ్గర పూజల అనంతరం ఏడు గజాల దూరంలో పేడతో కళ్లాపి చల్లి ముగ్గులు వేసి నాటు కోడి గుడ్డును పెడతారు. ఆ గుడ్డును బాణంతో కొట్టిన వ్యక్తిపై కళ్లాపి నీళ్లు చల్లుతూ పరుగులు పెట్టిస్తారు. అలా పరుగులు పెట్టిన మగవారు బాణాలు చేత పట్టుకుని అడవికి వేటకు వెళ్లి సాయంత్రానికి తిరిగి వచ్చిన తర్వాత పేడ చల్లిన ఒంటిపై స్నానం చేసి ఇంట్లోకి వెళతారు. అలాగే వేట నుంచి తీసుకువచ్చిన జంతువును వండి ఊరంతా సహపంక్తి భోజనం చేస్తారు.

ఊయల సందడి : భూదేవి పండుగలో ఊయల ఊగడం మరొక ఆచారం. వెదురు కర్రకు గిలక కట్టి దానిని మహిళలు మోసుకుంటూ ఇరక కొమ్మ చుట్టూ మూడు సార్లు ప్రదర్శన చేస్తారు. అనంతరం ఆ వెదురు కర్రను చెట్టుకు కట్టి మొదటిరోజు మహిళలు మాత్రమే ఊగుతారు. రెండో రోజు మాత్రమే పురుషులు ఊయల ఊగాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం ఎంతో సందడిగా ఉంటుంది.

రేపటి తరాలకు గుర్తుండేలా..



భూదేవి పండగ జరిగే రెండు రోజులు గ్రామాల్లో ఎంతో సందడి నెలకొంటుంది. భక్తి శ్రద్ధలతో పూజలు చేయడమే కాక సంప్రదాయబద్ధంగా రేల నృత్యాలు ఎంతో ఉత్సాహాన్నిస్తాయి. ఇవి తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. రేపటి తరాలకు కూడా గుర్తుండేలా భూదేవి పండుగ చేస్తుంటాం.

– కుజా రామమ్మ, మొద్దప్పగూడెం, బుట్టాయగూడెం మండలం

పనుల ప్రారంభానికి ముందే..



తొలకరిలో వ్యవసాయ పనులు మొదలు పెట్టకముందే భూదేవి పండగ చేయడం మా సంప్రదాయం. మా పూర్వీకుల నుంచి ఇది కొనసాగుతూ వస్తోంది. పండుగ చేసిన తర్వాతే వ్యవయసాయ పనులు ప్రారంభిస్తాం. పండుగ రెండు రోజులు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుంది.

– కొవ్వాసు చింతాలమ్మ, మర్లగూడెం, బుట్టాయగూడెం మండలం

సత్ఫలితాలనిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

- గ్రంథాలయాల్లో ఈ నెల 8 నుంచి జూన్ 11 వరకు నిర్వహణ
- 8 అంశాలపై విద్యార్థులకు రిసోర్స్‌పర్సన్ల ద్వారా తర్ఫీదు
- ప్రతి రోజూ తరగతులకు హాజరవుతున్న 2 వేల మంది చిన్నారులు
- విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడమే లక్ష్యం



భీమడోలులో యోగాసనాలపై శిక్షణ ఇస్తున్న భావనారుషి



భీమడోలులో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

భీమడోలు: విద్యార్థుల్లో పుస్తక పఠన సామర్థ్యాలను పెంచి నిష్ణాతుడైన చదువరిగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ చేపట్టిన వేసవి విజ్ఞాన శిబిరాలు జిల్లాలో సత్ఫలితాలనిస్తున్నాయి. కరోనా తర్వాత ప్రతి విద్యార్థి ఆన్‌లైన్ తరగతులకు ఎక్కువ సమయాన్ని కేటాయించి పుస్తక పఠనానికి దూరమవుతున్న వేళ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆడుతూ పాడుతూ నేర్చుకునే అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ శిక్షణ తరగతులను రూపొందించింది. జాతీయ స్థాయిలో 10 నుంచి 14 ఏళ్లలోపు చిన్నారుల్లో ఒక శాతం కూడా పుస్తక పఠనం చేయడం లేదని ఓ సర్వేలో గుర్తించారు. అభివృద్ధి చెందిన దేశాల్లోని చిన్నారులకు తల్లిదండ్రులు, గురువులు నేర్పించే అతి ముఖ్యమైన అలవాటు పుస్తక పఠనం. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలోని గ్రంథాలయాల్లో ఈ నెల 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు విజ్ఞాన తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. ఎండను సైతం లెక్క చేయకుండా గ్రంథాలయాల్లోని శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చీర్ల పద్మశ్రీ, జిల్లా కార్యదర్శి ఎం.శేఖర్ బాబు పర్యవేక్షణలో జిల్లాలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయి. జిల్లాలోని 65 కేంద్ర గ్రంథాలయం, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 శాఖా గ్రంథాలయాల్లో ప్రతి రోజు 2,500 మందికి పైగా విద్యార్థులు పాల్గొని అనేక అంశాలపై శిక్షణ పొందుతున్నారు.

ఆడుతూ పాడుతూ శిక్షణ

పుస్తక పఠనం, సరదా అనేక రెండు విభాగాలుగా చిన్నారులకు శిక్షణ ఇస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు రిసోర్స్‌పర్సన్లు నీతి కథలు చెప్పడం, గ్రంథాలయంలో పుస్తకాలు చదివించి వాటిపై సమీక్షలు రాయించడం, కథలను చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, యోగా, పేపర్ క్రాఫ్ట్స్, సంగీతం, నృత్యం, పప్పెట్ తయారీ, చదరంగం, క్యారమ్స్, క్రీడలు తదితర అంశాల్లో అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ అందిస్తున్నారు. ప్రతి వారం సమీక్ష, చర్చ నిర్వహిస్తారు.

పఠనాసక్తి, సృజనాత్మకత పెంపునకు కృషి

విద్యార్థుల్లో పఠనాసక్తి, సృజనాత్మకతను పెంపొందించేందుకు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు తమ వంతు సేవలను అందిస్తున్నాయి. మానవత స్వచ్ఛంద సేవా సంస్థలు, వాసవీ క్లబ్, యూత్ క్లబ్‌లు, జనవిజ్ఞాన వేదికలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, విద్యావేత్తలు, టీచర్లు, డిగ్రీ, పీజీ పట్టభద్రులు, సాహితీవేత్తలు, సంగీతం, డ్రాయింగ్ టీచర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రిసోర్స్ పర్సన్లుగా సేవలందిస్తున్నారు. శిక్షణ అందిందచేందుకు 10 నుంచి 14 ఏళ్ల చిన్నారుల పేర్లను నమోదు చేసుకుని నిర్దేశించిన అంశాల్లో రిసోర్స్‌పర్సన్ల ద్వారా గ్రంథపాలకులు వారికి తర్ఫీదును అందిస్తున్నారు. తల్లిదండ్రులు ఆసక్తితో దూరప్రాంతాల నుంచి వచ్చిన బాలలను కూడా చేర్చుకుని వారికి శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల ఫోన్ నంబర్లను సేకరించి వారు నిత్యం హాజరయ్యేలా ప్రోత్సహిస్తున్నారు.

నీతి కథల అర్థం తెలిసింది



మాది తణుకు. వేసవి సెలవులు ఇవ్వడంతో భీమడోలులోని అమ్మమ్మ ఇంటికి తమ్ముడు వికాస్‌తో కలిసివచ్చా. గ్రంథాలయంలో ఇస్తున్న శిక్షణ తరగతులకు ప్రతిరోజు హాజరవుతున్నాం. ఇప్పటివరకు మాకు తెలియని ఏన్నో విషయాలు అక్కడ నేర్పారు. మరీ ముఖ్యంగా నీతి కథలు బాగున్నాయి. కథలో నీతిని తెలుసుకుంటున్నాం. స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసుల వల్ల అవగాహన పెరిగింది. పుస్తకాలు చదివి సమీక్షలు రాస్తున్నాం. గ్రంథాలయం అంటే అమితమైన ఇష్టం ఏర్పడింది. యోగాసనాలను నేర్చుకున్నాం.

– కె.రాగదీపిక, 7వ తరగతి, తణుకు

యోగాసనాలు నేర్చుకున్నాం



పాఠశాలల్లో పుస్తకాలు చదివి ఒత్తిడికి గురైన తమకు గ్రంథాలయంలో నేర్పించిన యోగా శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది. బుద్ధ యోగా హెల్త్ ఫౌండేషన్ నిపుణుడు కురెళ్ల కిషోర్ ద్వారా పూళ్ల గ్రంథాలయంలో గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్ 20 రోజులుగా యోగా క్లాసులను నిర్వహిస్తున్నారు. చక్కటి ఆసనాలను నేర్పారు. పుస్తక పఠనం, భగవద్గీత శ్లోకాలను నేర్పించారు. భాషపై పట్టు సాధించేలా శిక్షణ ఉంది. శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుంటున్నాం.

– పచ్చా పూజ, జగదీష్, అక్కాతమ్ముడు, 7, 8వ తరగతి, పూళ్ల

విజయవంతంగా శిక్షణ తరగతులు



రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ రూపొందించిన అనేక అంశాలపై గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులకు రిసోర్స్‌పర్సన్లు అనేక అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచే గ్రంథాలయాల వైపు మళ్లించడమే లక్ష్యంగా కార్యక్రమాలను తయారు చేశాం. గ్రంథాలయాల్లో కథలు వినడం, చదవడం, సమీక్షలు రాయడం, స్పోకెన్ ఇంగ్లిష్, యోగా, పేపర్ క్రాఫ్ట్, సంగీతం, నృత్యం వంటి వాటిపై శిక్షణ అందిస్తున్నాం. ఉమ్మడి జిల్లాల్లో శిక్షణ తరగతులు విజయవంతంగా జరుగుతున్నాయి.

– ఎం.శేఖర్‌బాబు, జిల్లా కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏలూరు

స్పందనలో సమస్యకు తక్షణ పరిష్కారం



దివ్యాంగుడికి వినికిడి యంత్రాన్ని అందిస్తున్న జేసీ లావణ్యవేణి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): స్పందన దరఖాస్తుకు అక్కడికక్కడే పరిష్కారం లభించింది. సోమవారం స్పందన కార్యక్రమంలో తంగెళ్లమూడికి చెందిన టి.అప్పారావు తనకు వినికిడి యంత్రాన్ని మంజూరు చేయాలని కోరాడు. వెంటనే అక్కడే ఉన్న విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ ఏడీ సత్యనారాయణను చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ అంశాన్ని పరిశీలించి అదేరోజు అందించేలా చూడాలని జేసీ బి.లావణ్య వేణిని, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్‌ను కూడా కలెక్టర్ ఆదేశించారు. వినికిడి యంత్రాన్ని అత్యవసరంగా తెప్పించి లబ్ధిదారుడికి అందించారు. తన సమస్య వెంటనే పరిష్కారమైనందుకు అప్పారావు ప్రభుత్వానికి, అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుకు అసలైన భరోసా



రైతులకు 'వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ సాయం' అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్)

రైతన్నకు చేదోడుగా వైఎస్ జగన్ ప్రభుత్వం





నాడు: టీడీపీ పాలన (2018-19 ఖరీఫ్ సీజన్‌)లో విత్తనాల కోసం రైతుల అవస్థలకు నిదర్శనం ఈ చిత్రాలు



నేడు: వైఎస్ జగన్ పాలనలో సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా కేంద్రం నుంచి విత్తనాలు తీసుకువెళుతున్న రైతులు

సాక్షి, అమరావతి

వ్యవసాయం దండగ అన్నవాళ్ల నోళ్లను మూయిస్తూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ సర్కారు ఏర్పాటైన తరువాత దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వ్యవసాయ రంగంలో సీఎం జగన్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ, పంట నష్ట పరిహారం, వైఎస్సార్ యంత్ర సేవ, ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ పథకాలతోపాటు రైతులు పండిస్తున్న పంటలను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం, విత్తన సబ్సిడీ, సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి, ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ, ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ, పగటి పూటే 9 గంటల విద్యుత్ సరఫరా కోసం ఫీడర్ల సామర్థ్యం పెంపు, విత్తు నుంచి పంట విక్రయం వరకు రైతుకు అండదండలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే)ల ఏర్పాటు వంటి ఎన్నో కీలక నిర్ణయాలతో వ్యవసాయ రంగాన్ని ఉరకలెత్తిస్తున్నారు.

ప్రాజెక్టులు నిండుకుండలు.. నిండా పంటలు

పాలించే మారాజు మనసున్న వాడైతే.. ప్రకృతి పులకిస్తుందని రుజువైంది. నాలుగేళ్లుగా కరువుతీరా కురుస్తున్న వర్షాలతో సాగునీటి ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తున్నాయి. భూగర్భ జలాలు ఎగసిపడుతున్నాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి 2014-19 మధ్య ఏటా సగటున 153.95 లక్షల టన్నులు నమోదు కాగా.. 2019-23 మధ్య ఏటా సగటున 165.40 లక్షల టన్నులకు పెరగడం విశేషం. ఇదే సందర్భంలో ఉద్యాన పంటల దిగుబడులు సైతం పెరిగాయి. 2014-15లో 305 లక్షల టన్నులుగా ఉన్న ఉద్యాన పంటల దిగుబడులు.. ప్రస్తుతం 368.83 లక్షల టన్నులకు పెరిగింది.

మూడు రెట్లు పెరిగిన కేటాయింపులు

టీడీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు రూ.61,758 కోట్లు వెచ్చించగా.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రూ.1,70,571.62 కోట్లను వెచ్చించింది. మరో ఏడాదికి కేటాయించే మొత్తాన్ని కలిపితే గత ప్రభుత్వం కంటే.. మూడు రెట్లకు పైగా నిధులు కేటాయించినట్టు తేటతెల్లమవుతోంది. కరోనా విపత్కర పరిస్థితులకు ఎదురొడ్డి మరీ రూ.1.49 లక్షల కోట్ల సాయాన్ని నేరుగా రైతులకు అందించి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవడం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేసింది.

సున్నా వడ్డీ.. ఉచిత బీమా

సున్నా వడ్డీకే పంట రుణాలివ్వడంతో పాటు ప్రతి పంటను ఈ క్రాప్‌లో నమోదు చేస్తూ పైసా భారం పడకుండా పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే బీమా కల్పిస్తోంది. కోతలకు ముందే ప్రతి పంటకు కనీస మద్దతు ధర ప్రకటిస్తోంది. ధరల స్థిరీకరణ నిధి ద్వారా కనీస మద్దతు ధర దక్కని పంటలను కొనుగోలు చేస్తోంది. విపత్తుల వల్ల నష్టపోయే రైతులకు సీజన్ ముగిసేలోగానే పంట నష్టపరిహారంతో పాటు బీమా సొమ్ము సైతం అందిస్తోంది. సేంద్రియ సాగుతోపాటు చిరుధాన్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక పాలసీలను తీసుకొచ్చింది. మెట్టప్రాంత పంటలకు పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను నిరాటంకంగా అందిస్తోంది.

పల్లెసీమల రూపురేఖలు మార్చిన ఆర్బీకేలు

గతంలో విత్తనాల కోసం రైతులు పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చేది. ఎరువుల కోసం ప్రైవేట్ డీలర్లు అంటగట్టే అవసరం లేని పురుగుమందులను కొనాల్సి వచ్చేది. ఎండల్ని తట్టుకోలేక అన్నదాతలు ఏటా పదుల సంఖ్యలో రైతులు మతిచెందేవారు. అదునులోపు విత్తనం దొరక్క దళారుల వద్ద నకిలీ, నాసిరకం వాటిని అధిక ధరలకు కొనుగోలు చేసేవారు. విత్తనాల కోసం రైతుల పాట్లు పత్రికల్లో పతాక శీర్షికల్లో కథనాలు వచ్చేవి. ఆర్బీకేల రాకతో రైతుల కష్టాలు తొలగిపోయాయి.



టీడీపీ హయాంలో వ్యవసాయ శాఖకు బడ్జెట్ కేటాయింపులు

ఆర్థిక సంవత్సరం	బడ్జెట్ (రూ.కోట్లలో)
2014-15	13,110
2015-16	14,184
2016-17	16,250
2017-18	18,214
మొత్తం	61,758

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కేటాయింపులు

2019-20	28,866.23
2020-21	29,159.97
2021-22	31,256.35
2022-23	39,852.78
2023-24	41,436.29
మొత్తం	1,70,571.62

ఇప్పుడు సీజన్‌కు ముందే రెడీ

సాగు ఉత్పాదకాలను రైతుల ముంగిటకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలతో రైతుల వెతలకు చెక్ పడింది. సీజన్‌కు ముందుగానే సర్టిఫై చేసిన నాణ్యమైన విత్తనాలను గ్రామస్థాయిలో నిల్వ చేసి రైతులకు నేరుగా పంపిణీ చేస్తున్నారు. ఆర్బీకేల్లోని కియోస్క్‌ల్లో బుక్ చేసుకున్న 24 గంటల్లోపే వారి ముంగిట అందిస్తున్నారు. ఆర్బీకేలు ఏర్పాటైన మూడేళ్లలో 63.50 లక్షల మంది రైతులకు 37.04 లక్షల క్వింటాళ్ల సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. వరి, అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, పచ్చిరొట్ట విత్తనాలే కాదు పత్తి, మిరప వంటి నాన్ సబ్సిడీ విత్తనాలను సైతం ఆర్బీకేల ద్వారా అందిస్తున్నారు. 10,778 ఆర్బీకేల ద్వారా దుక్కి పనులు ప్రారంభం కాకముందే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుతున్నాయి. ముందుగానే అగ్రి ల్యాబ్స్‌లో టెస్ట్ చేసి మరీ నాణ్యమైన సీడ్‌ను పంపిణీ చేస్తున్నారు. మూడేళ్లుగా చూద్దామంటే విత్తనాల కోసం ఎక్కడా బారులు తీరే పరిస్థితి కనిపించడం లేదు. విత్తనం దొరుకుతుందో లేదోననే చింత ఎవరిలోనూ కనిపించడం లేదు. నకిలీల ఊసే ఎక్కడా వినిపించడం లేదు. మూడేళ్లలో ఆర్బీకేల ద్వారా రూ.953.53 కోట్ల విలువైన 8.69 లక్షల టన్నుల ఎరువులను 23.47 లక్షల మంది రైతులకు పంపిణీ చేశారు. మార్కెట్‌లో ధరలు పతనమైన ప్రతిసారి మార్కెట్‌లో జోక్యం చేసుకుని ఆర్బీకేల ద్వారా ఆయా పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. పంట రుణాలు, ఈ-క్రాప్ నమోదు, పంటల బీమా, పంట నష్టపరిహారం ఇలా ప్రతి ఒక్కటి అర్హత ఉన్న ప్రతి రైతుకు అందేలా ఆర్బీకే సిబ్బంది కృషి చేస్తున్నారు. గతంలో పశువుకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ఫోన్ చేయగానే క్షణాల్లో వీహెచ్‌ఏ ఇంటికి వచ్చి మరీ సేవలందిస్తున్నారు. ఉచితంగా మందులిస్తున్నారు. నాణ్యమైన ధ్రువీకరించిన మిశ్రమ దాణా, పశుగ్రాసం సరఫరా చేస్తున్నారు. ఫలితంగా గతంతో పోలిస్తే పాల దిగుబడి రెట్టింపయ్యిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆర్బీకేల ద్వారా ఆక్వా సాగు చేస్తున్న ప్రతి రైతుకు లైసెన్సు జారీతో పాటు నాణ్యమైన ఫీడ్‌ను అందజేస్తున్నారు.

అగ్రి ల్యాబ్‌లు.. యంత్ర సేవా కేంద్రాలు.. గోదాములు

అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో 147 చోట్ల వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్‌ను నెలకొల్పుతోంది. ఇందుకోసం ఒక్కొక్క ల్యాబ్‌కు రూ.81 లక్షల చొప్పున వెచ్చిస్తోంది. రూ.6.25 కోట్ల అంచనా వ్యయంతో జిల్లా స్థాయిలో 13 ల్యాబ్‌లు, రూ.75 లక్షల అంచనా వ్యయంతో రీజనల్ స్థాయిలో నాలుగు సమన్వయ కేంద్రాలను, గుంటూరులో రాష్ట్రస్థాయిలో రూ.8.50 కోట్ల అంచనాతో విత్తన జన్యు పరీక్ష కేంద్రాన్ని డీఎన్‌ఏ ఫింగర్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 70 అగ్రి ల్యాబ్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కాగా.. చిన్న, సన్నకారు రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను స్వల్ప అద్దె ప్రాతిపదికన వారి ముంగిటకే తీసుకెళ్లాలన్న సంకల్పంతో రూ.691 కోట్లతో 6,525 ఆర్బీకే, 391 క్లస్టర్ స్థాయి యంత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆర్బీకేలకు అనుబంధంగా రూ.1,584.61 కోట్లతో 2,536 బహుళ ప్రయోజన కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్కటి రూ.40 లక్షల అంచనాతో 500 టన్నుల సామర్థ్యంతో 1021, రూ.75లక్షల అంచనాతో 100 టన్నుల సామర్థ్యంతో 113 గోదాముల నిర్మిస్తున్నారు. వీటిలో రూ.166.33 కోట్ల ఖర్చుతో వివిధ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే వెయ్యి గోదాములు నిర్మాణం పూర్తి కాగా.. వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

నాలుగేళ్లలో రైతులకు అందించిన సంక్షేమ ఫలాలు

పథకం	రైతుల సంఖ్య (లక్షల్లో..)	వెచ్చించిన మొత్తం (రూ.కోట్లలో)
వైఎస్సార్ రైతు భరోసా	52.38	27,062.09
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	44.28	6,684.84
వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ	73.88	1,834.50 (గత ప్రభుత్వ బకాయిలతో)
పంట నష్టపరిహారం	22.22	1,911.78
ధాన్యం కొనుగోలు (ఇప్పటివరకు)	-	58,652
ధాన్యం సేకరణ బకాయిలు	-	960
ఇతర పంటల కొనుగోలు (ఇప్పటివరకు)	-	7,156
ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ	-	27,800
గత ప్రభుత్వ విద్యుత్ బకాయిలు	-	8,845
పగటిపూట 9 గంటల విద్యుత్ కోసం ఫీడర్ల సామర్థ్యం పెంపునకు	-	1,700
గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు	-	384
శనగ రైతులకు బోనస్	-	300
సూక్ష్మసేద్యం, పండ్లతోటల అభివృద్ధి	13.58	1,264.24
ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ	-	2,647
ఆయిల్‌పామ్ రైతులకు సబ్సిడీ	00.24	85.47
వైఎస్సార్ యంత్రసేవా పథకం	-	690.87
గత ప్రభుత్వ బకాయిలు (యాంత్రీకరణ)	-	430
విత్తన సబ్సిడీ	60.76	1,023.52

New & Renewable Energy Development Corporation of Andhra Pradesh Ltd.,
Head Office:# 12-464/5/1, River Oaks Apartment, CSR Kalyana Mandapam Road, Tadepalli, Guntur District, Pin : 522 501
Email:info@nredcap.in

సంక్షేమ పథకాలతో సుపరిపాలన సాగిస్తూ.. నాలుగేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రోత్సాహానికి సంబంధించి ముఖ్యాంశాలు

1. పునరుత్పాదక ఇంధన విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పేందుకు భూములు ఇచ్చిన ప్రైవేట్ భూ యజమానులకు లబ్ధి చేకూర్చేందుకు ల్యాండ్ లీజ్ పాలసీ ప్రకటించబడింది.
2. గ్రిడ్‌ను బ్యాలెన్స్ చేసేందుకు, అధిక విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు గాను ఎనర్జీ స్టోరేజ్‌గా పని చేసే పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టులను గుర్తించి, అభివృద్ధి చేయడంలో దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా ఉంది.
3. పిన్నాపురం, నంద్యాల జిల్లాలో 4,230 MW సామర్థ్యం గల ప్రపంచంలోనే అతి పెద్ద సమీకృత పునరుత్పాదక ఇంధన స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్మాణం ప్రారంభించబడింది.
4. విద్యుత్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు ప్రకటించిన రెన్యుబుల్ పవర్ పర్చేజ్ ఆబ్లిగేషన్ (RPPO) టార్గెట్స్‌ను అధిగమించిన అతి కొద్ది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి.
5. గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేసేందుకు AP తీరప్రాంతం పొడవునా పొటెన్షియల్ హబ్స్ గుర్తించబడ్డాయి.
6. విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023లో పునరుత్పాదక ఇంధన రంగంలో భారీ పెట్టుబడులకు పలు పారిశ్రామిక వర్గాల నుండి ప్రతిపాదనలు అందాయి.
7. పునరుత్పాదక ఇంధన ప్రోత్సాహక పాలసీలు రాబోయే సంవత్సరాలలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఉపాధిని కల్పించి, ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచుతాయి.






నెడ్‌క్యాప్ (NREDCAP) నవరత్నాలు





శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు




శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు
Hon'ble Minister for Energy, Forest, Environment, Science & Technology, Mines & Geology.

శ్రీ కె.కె. రాజు గారు
Chairman, NREDCAP

సాక్షి
పశ్చిమగోదావరి

మంగళవారం । 30 । మే । 2023



విద్యా యజ్ఞానికి నాలుగేళ్లు

రాష్ట్రంలో విద్యా యజ్ఞం ప్రారంభమై నాలుగేళ్లు పూర్తవుతోంది. విద్యారంగంలో సీఎం జగన్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం నవశకానికి నాంది పలికాయి. 8లో ▸



వైభవం.. వార్షికోత్సవం

ద్వారకాతిరుమల క్షేత్ర దేవత కుంకుళ్లమ్మ వారి ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తున్నారు. 8లో ▸



ప్రశాంతంగా సప్లిమెంటరీ పరీక్షలు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 69 కేంద్రాల్లో 12,460 మంది విద్యార్థులు హాజరయ్యారు. 8లో ▸

న్యూస్‌రీల్

చట్టప్రకారం ఫిర్యాదుల పరిష్కారం



బాధితులతో మాట్లాడుతున్న ఏఎస్పీ

సాక్షి, భీమవరం: పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఏవీ సుబ్బరాజు ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది బాధితులు ఫిర్యాదులు అందజేశారు. వాటిలో సివిల్ తగాదాలకు చెందినవి 10, భార్యాభర్తల మధ్య గొడవలకు సంబంధించినవి 4, వేధింపులకు సంబంధించి ఫిర్యాదులు రెండు ఉన్నాయి. వీటన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఎస్పీ సుబ్బరాజు సంబంధిత పోలీసు అధికారులను ఫోన్‌లో ఆదేశించారు.

ఉచిత ప్రవేశాలకు నేటి వరకు గడువు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం ప్రకారం 2023–24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్వీ రవిసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాలకు చెందిన పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన పిల్లలకు 6 శాతం చొప్పున మొత్తం ఆయా పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సీట్లలో 25 శాతం సీట్లు కేటాయించినట్టు తెలిపారు. మూడో విడతలో 358 మంది ఎంపిక కాగా వారిలో 117 మంది మాత్రమే విద్యార్థులు ప్రవేశాలు పొందారని మిగిలిన 241 మంది కూడా ప్రవేశాలు పొందేందుకు మంగళవారం వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఏలూరు డీఈఓ పేర్కొన్నారు.

నాలుగేళ్లు.. అభివృద్ధి పరవళ్లు

వేల కోట్ల కేటాయింపులు

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- ప్రతి నియోజకవర్గ ప్రగతికీ కార్యాచరణ
- ఏలూరు, పాలకొల్లులో ప్రభుత్వ వైద్య కళాశాలలు
- రూ.332 కోట్లతో ఆక్వా వర్సిటీ
- రూ.430 కోట్లతో ఫిషింగ్ హార్బర్
- రూ.1,400 కోట్లతో రక్షిత తాగునీటి ప్రాజెక్టు



ఏలూరులో చురుగ్గా సాగుతున్న వైద్య కళాశాల నిర్మాణ పనులు



ఏలూరులో నిర్మించిన తమ్మిలేరు రిటైనింగ్ వాల్

సాక్షి ప్రతినిధి, ఏలూరు: నాలుగేళ్లు.. వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు.. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పథకాల లబ్ధి.. ప్రతి నియోజకవర్గం, ప్రతి ప్రాంతం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కోట్లాది రూపాయల కేటాయింపులు.. సాగునీరు మొదలు విద్య, వైద్యం, ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వరకూ ప్రత్యేక శ్రద్ధ.. ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మార్క్. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. వీటన్నింటికీ మించి దశాబ్దాల కాలంగా జిల్లావాసులు ఎదురుచూస్తున్న మెడికల్ కళాశాలలు, ఫిషింగ్ హార్బర్, ఆక్వా యూనివర్సిటీ తదితర కీలక ప్రాజెక్టులకు సీఎం జగన్ సర్కారు శ్రీకారం చుట్టింది.

ప్రగతి పథంలో..

సీఎంగా జగన్ పాలనా పగ్గాలు చేపట్టి నాలుగేళ్లు పూర్తవుతుంది. ఈ కాలంలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో జరిగిన మేలు పరిశీలిస్తే వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, నిరంతరంగా సంక్షేమ పథకాల అమలుతో ప్రగతి పథంలో ముందంజలో ఉంది. ఇప్పటివరకూ ప్రభుత్వ వైద్యకళాశాలలు లేకపోగా.. సీఎం జగన్ ఏలూరు, పాలకొల్లులో రూ.వెయ్యి కోట్ల వ్యయంతో ప్రభుత్వ వైద్యకళాశాలలు, అనుబంధంగా సమగ్ర వైద్యశాలలకు శ్రీకారం చుట్టారు. రూ.525 కోట్లతో ఏలూరులో, రూ.475 కోట్ల వ్యయంతో పాలకొల్లులో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఆగస్టు నుంచి ఏలూరు వైద్య కళాశాల 150 ఎంబీబీఎస్ సీట్లతో ప్రారంభం కానుంది. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాలకొల్లు వైద్య కళాశాల ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

కలల వారధి సాకారం

నరసాపురంలో రూ.490 కోట్ల వ్యయంతో వశిష్ఠ వారధిని నిర్మించనున్నట్టు స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ దిశగా కార్యాచరణ ప్రారంభమైంది. ఇక నరసాపురంలోని దర్బరేవు, పేదరేవు, కాళీపట్నం భూముల పంపిణీ, రూ.87 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రూ.13 కోట్లతో వంద పడకల ఆసుపత్రి ఇలా అనేక కీలక పనులు వివిధ దశల్లో ఉన్నాయి. అలాగే దెందులూరు, తణుకు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో వందల కోట్ల కీలక అభివృద్ధి పనులను ఆమోదించారు.

ప్రభుత్వ భవనాల నిర్మాణాల్లో పురోగతి

నవరత్నాలులో భాగంగా అమ్మఒడి మొదలు రైతు భరోసా వరకు సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించి నిర్ణీత తేదీల్లో పథకాలను పక్కాగా అమలు చేస్తూ లబ్ధిదారుల ఖాతాలకు నిధులు జమచేస్తున్నారు. ఏలూరు జిల్లాలో 532 సచివాలయాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 362 సచివాలయాలు, ఏలూరు జిల్లాలో 537 రైతు భరోసా కేంద్రాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 265 రైతుభరోసా కేంద్రాలు, ఏలూరు జిల్లాలో 437 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, పశ్చిమగోదావరిలో 276 వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్, ఏలూరు జిల్లాలో 82 పాలకేంద్రాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 10 పాలకేంద్రాలు, అలాగే ఏలూరు జిల్లాలో 92, పశ్చిమగోదావరి జిల్లాలో 88 డిజిటల్ లైబ్రరీల నిర్మాణం పురోగతిలో ఉంది. సుమారు 70 శాతం మేర నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటి విలువ సుమారు రూ.1,100 కోట్ల పైమాటే. ఏలూరు జిల్లాలో రూ.553.54 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.464.15 కోట్లు ఖర్చు చేసి 50 వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేశారు. మొత్తంగా జిల్లాలో సంక్షేమ, అభివృద్ధికి రెండింటికీ ప్రాధాన్యమిస్తూ పనులు వేగంగా చేస్తున్నారు.

తాగునీటికి పెద్దపీట : తీర ప్రాంత ప్రజలకు విద్య, వ్యాపార అవకాశాలు మరింత మెరుగుపరిచేలా గత పాలకులెవ్వరూ చేయని రీతిలో కీలక అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లోని 26 మండలాల్లో 1,250 గ్రామాల్లోని 18.50 లక్షల మందికి రక్షిత తాగునీరు అందించడానికి వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు గతేడాది నవంబరులో శంకుస్థాపన చేశారు.

'ఆక్వా'ంక్షలు ఫలించేలా..

నరసాపురం ప్రాంతంలోని బియ్యపుతిప్పలో రూ.430 కోట్లతో ఫిషింగ్ హార్బర్, ఆక్వా వ్యాపారానికి ఉపయుక్తంగా ఉండేలా, అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆక్వా కోర్సులతో ఆక్వా యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు. రూ.332 కోట్ల వ్యయంతో నరసాపురం సమీపంలో వర్సిటీ పనులకు శంకుస్థాపన చేసి విద్యా సంవత్సరం నుంచి కళాశాలలో కోర్సులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

ఏలూరుకు రక్షణ గోడ

ఏలూరు నగరంలో తమ్మిలేరు ముంపునకు శాశ్వత పరిష్కారం చూపేలా రూ.68 కోట్ల వ్యయంతో 4.4 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్‌ను నిర్మిస్తున్నారు. 90 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. అలాగే కొల్లేరుపైనా ప్రత్యేక శ్రద్ధ చూపించారు. 5వ కాంటూరు వరకు మంచినీరు నిల్వ ఉండేలా ఉప్పుటేరుపై రూ.188 కోట్లతో రెగ్యులేటర్ కమ్ బ్రిడ్జి లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



చంద్రబాబు వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాల



తణుకులో బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



కాళ్ల మండలం పెదఅమిరంలో బైక్ ర్యాలీలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

సాక్షి, భీమవరం: పేదల ఇళ్ల స్థలాలకు సెంటు భూమి కూడా కేటాయించలేని చంద్రబాబు.. ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహనిర్మాణాలకు ప్రోత్సహిస్తుంటే ఓర్వలేకపోతున్నారని పలువురు మండిపడ్డారు. పేదల ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న స్థలాలను చంద్రబాబు సమాధులతో పోల్చడాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లావ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు చేశారు.

- భీమవరంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భీమవరం పట్టణం, వీరవాసరం, భీమవరం మండలాల్లో భారీ బైక్ ర్యాలీలు జరిగాయి. డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఎంపీపీ పేర్లిచర్ల విజయనర్సింహరాజు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా వైఎస్సార్ సీపీ బైక్ ర్యాలీలు

- ఉండి నియోజకవర్గంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కాళ్ల మండలం పెదఅమిరం నుంచి కాళ్ల, ఆకివీడు, ఉండి మండలాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు.
- పాలకొల్లు నియోజకవర్గంలోని పాలకొల్లు పట్టణం, యలమంచిలి మండల్లాల్లో పేదలకు పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం నినాదంతో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, యడ్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.
- తాడేపల్లిగూడెంలో పార్టీ నాయకుడు కొట్టు విశాల్ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

పేదల ఇళ్లు నీకు శ్మశానాలా చంద్రబాబు!

పేదవర్గాలు ఆలయాల్లా భావిస్తున్న ఇళ్ల స్థలాలను శ్మశానాలతో పోల్చిన చంద్రబాబును రానున్న రోజుల్లో ఇంటికే పరిమితం చేసే పరిస్థితి వస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా తణుకు నియోజకవర్గంలో సోమవారం మంత్రి కారుమూరి, తనయుడు, యువనేత కారుమూరి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చించి భూమి కొనుగోలు చేసి పట్టణ పరిధిలో సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలాలను పేదలకు అందించడాన్ని చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. పేదలు ఇంటి నిర్మాణాలు చేపట్టి, తమ సొంతింటి కల సాకారమైందని ఆనందిస్తుంటే చంద్రబాబు వాటిని శ్మశానాలతో పోల్చడం దారుణమన్నారు.



నరసాపురంలో బైక్ ర్యాలీలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

రాష్ట్రంలో జనరంజక పాలన

నరసాపురం: రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ గోదావరి పంటు రేవు నుంచి స్టీమర్‌రోడ్డు, మెయిన్‌రోడ్డు మీదుగా సాగింది. ర్యాలీలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌తో కలిసి చీఫ్ విప్ ముదునూరి పాల్గొన్నారు.

స్పందన ఉత్తర్వులు అమలవ్వాలి

కలెక్టర్ ప్రశాంతి



స్పందనలో అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

భీమవరం (ప్రకాశంచౌక్): స్పందన ఫిర్యాదుదారునికి ఇచ్చిన ఉత్తర్వులు అమలయ్యే వరకూ పర్యవేక్షించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె అర్జీలు స్వీకరించారు. సంతృప్తికర పరిష్కారం చూపాలన్నారు. 156 అర్జీలను స్వీకరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అర్జీదారులకు అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు.

పర్యావరణహిత వాహనాలు వినియోగించాలి

పర్యావరణహిత విద్యుత్ వాహనాల వినియోగంపై ఆలోచన చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల నెడ్‌క్యాప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'గో ఎలక్ట్రిక్ క్యాంపెయిన్'ను కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా నెడ్‌క్యాప్ మేనేజర్ డీవీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు 48 నెలల వాయిదాల రూపంలో 9 శాతం వడ్డీతో ఎలక్ట్రిక్ వాహనాన్ని పొందవచ్చన్నారు.

అతిసారం నియంత్రణపై దృష్టి

అతిసారం నియంత్రణకు దృష్టి సారించడంతోపాటు సచివాలయాల స్థాయిలో విస్తృత ప్రచారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. వచ్చేనెల 5 నుంచి 17 వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



క్లుప్తంగా

కుంకుళ్లమ్మ ఆలయంలో వైభవంగా వార్షికోత్సవం



కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయ యాగశాలలో హోమాలు నిర్వహిస్తున్న పండితులు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయానికి ఉపాలయమై, క్షేత్రదేవతగా విరాజిల్లుతోన్న శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి గణపతి పూజ, సర్వతోభద్ర మండలి ఆరాధన, మూలమంత్ర అనుష్ఠానం అనంతరం హోమాలను ఆలయ అర్చకులు, పండితులు వేద మంత్రోచ్చరణల నడుమ అట్టహాసంగా నిర్వహించారు. మంగళవారం పూర్ణాహుతితో వేడుకలు ముగుస్తాయని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం యనమదుర్రు పంచాయతీలోని కట్టావారిపాలెంకు చెందిన దొంగ ఏడుకొండలు(48) ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఎండకు తల తిరిగి కింద పడిపోయాడు. తలకు గాయం కావడంతో భీమవరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. చికిత్స పొందుతూ ఏడుకొండలు సోమవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా యజ్ఞానికి నాలుగేళ్లు

- ప్రభుత్వ విద్యారంగానికి నిధుల తుఫాన్
- జగన్ పథకాలతో ఇంటింటా విద్యా వికాసం
- పారదర్శకంగా పథకాల అమలు
- నాడు–నేడుతో అభివృద్ధి బాటలో ప్రభుత్వ బడులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్రంలో విద్యా యజ్ఞం ప్రారంభమై నాలుగేళ్లు పూర్తవుతోంది. విద్యారంగంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకం పెను సంచలనం. విద్యారంగంలో గతం ఒక శకంగా.. ప్రస్తుతం నడిచేది జగన్ శకంగా, సువర్ణయుగంగా అభివర్ణిస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషి రాష్ట్ర ప్రజల హృదయాలను గెలుచుకుంది. గతంలో ప్రభుత్వ బడులంటే వద్దనే ప్రజలు ఇప్పుడు తమ పిల్లలకు అక్కడ సుస్థిర భవిష్యత్ లభిస్తుందని నమ్ముతున్నారు. జగన్ తాను ప్రజలకు చెప్పిన దాన్ని చేసి చూపిస్తున్నారని విద్యారంగ నిపుణులు ఒప్పుకుంటున్నారు.

పిల్లలందరూ తప్పకుండా చదుకోవాలని, అందుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన అమ్మ ఒడి పథకం దేశం మొత్తాన్ని రాష్ట్రం వైపు చూసేలా చేసింది. ఈ పథకం కింద ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో మొత్తం రూ.1041.46 కోట్లు తల్లుల ఖాతాల్లో జమచేశారు.

నాడు – నేడుతో ఇంద్రభవనాల్లా పాఠశాలలు

పాఠశాలల భవనాలు శిథిలమై అడుగుపెట్టాలంటేనే భయపడే పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వం పాఠశాల భవనాలను అభివృద్ధి చేయలేదు. ముఖ్యమంత్రి జగన్ పాఠశాల భవనాలపై దృష్టి కేంద్రీకరించారు. మన బడి నాడు–నేడుకు బీజం పడడం, ప్రభుత్వ పాఠశాల భవనాల అభివృద్ధికి నిధులు విడుదల కావడం జరిగిపోయాయి. తొలివిడతలో చేసిన అభివృద్ధితో పాఠశాలలు ఇంద్రభవనాలను తలపిస్తున్నాయి. నాడు–నేడు కార్యక్రమం ద్వారా మొదటి విడతలో జిల్లాలోని 1,117 పాఠశాలలను అభివృద్ధి చేశారు. ఇందుకోసం రూ.280.44 కోట్లు వెచ్చించారు. అదనపు తరగతి గదుల నిర్మాణం,



నాడు -నేడు నిధులతో సర్వాంగసుందరంగా తయారైన శనివారపు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

ఉమ్మడి జిల్లాలో అమ్మ ఒడి పథకం అమలు తీరు

విద్యా సంవత్సరం	లబ్ధిదారులు	మొత్తం (రూ.కోట్లలో)
2019-20	3,39,259	508.89
2020-21	3,55,051	532.57
2021-22	3,29,700	428.5

శ్లాబులు, గోడల మరమ్మతులు, ప్రహరీ గోడల నిర్మాణం, మరుగుదొడ్ల సౌకర్యం, పరిశుభ్రమైన తాగునీటి సరఫరా, తగరతి గదుల్లో గ్రీన్‌చాక్‌బోర్డుల ఏర్పాటు, చక్కటి వెలుగుల కోసం ట్యూబ్‌లైట్లు, చల్లని గాలి కోసం ఫ్యాన్లు, తరగతి గదుల్లో గోడలకు పెయింటింగ్, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి వంటివి చేశారు. రెండో విడత నాడు – నేడు కార్యక్రమం కింద ఏలూరు జిల్లాలో 889 పాఠశాలలను ఎంపిక చేసి రూ. 295.54 కోట్లు మంజూరు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 739 పాఠశాలలను ఎంపిక చేసి వాటి అభివృద్ధికి రూ. 259.19 కోట్లు కేటాయించారు. ఆ నిధులతో ఎంపిక చేసిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి అభివృద్ధి చెందిన పాఠశాలలు దర్శనమివ్వనున్నాయి.



రుచికరమైన జగనన్న గోరుముద్దను ఆస్వాదిస్తున్న విద్యార్థులు

రుచికరంగా మధ్యాహ్న భోజనం

గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అమలులో చిత్తశుద్ధి చూపలేదు. కేవలం సాంబారు పప్పు పెట్టి మమ అనిపించింది. వెంటనే ఈ పథకంలో సమూల ప్రక్షాళన చేశారు. ఇప్పుడు ఈ పథకం ద్వారా విద్యార్థులకు మంచి పౌష్టికాహారం వడ్డిస్తున్నారు. ప్రతీ సోమవారం వెజ్ పలావ్, గుడ్డు కూర, చిక్కీ, మంగళవారం పులిహోర, రోటిపచ్చడి గుడ్డు, బుధవారం కూరగాయల అన్నం, బంగాళదుంప కుర్మా, గుడ్డు, చిక్కీ, గురువారం సాంబార్ బాత్, గుడ్డు, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, గుడ్డు, చిక్కీ, శనివారం ఆకుకూర అన్నం, పప్పుచారు, తీపి పొంగలి వడ్డిస్తున్నారు. దీని కోసం ప్రాథమిక విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.4.97, ప్రాథమికోన్నత, ఉన్నత విద్యార్థులకు రూ.7.45 చొప్పున ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లిస్తోంది.

విద్యా కానుకలో ఒక్కో విద్యార్థికి రూ.1996 ఖర్చు

గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఏడాదికి జత యూనిఫాం, అరకొరగా పాఠ్యపుస్తకాలు అందచేసేవారు. దీంతో జగనన్న విద్యాకానుక పథకాన్ని 2020లో ప్రారంభించారు. విద్యాకానుక కింద మూడు జతల యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, రెండు జతల సాక్స్, జత బూట్లు, బెల్టు, స్కూల్ బ్యాగ్, 1 నుంచి 6వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు డిక్షనరీలు అందజేస్తున్నారు. ఈ తొమ్మిది రకాల విద్యా వస్తువులకు గత ఏడాది ఒక్కో విద్యార్థికి రూ.1996 ఖర్చు పెట్టింది.

2023–24 విద్యా సంవత్సరంలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,60,536 మంది విద్యార్థులను గుర్తించారు. వీరికి విద్యాకానుక అందచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వీరిలో 78,341 మంది బాలురు, 82,195 మంది బాలికలు ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో మొత్తం 1,06,422 మంది విద్యార్థులు వెరసి 2,66,958 మంది విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు.

మధ్యాహ్న భోజన పథకం(ఏలూరు జిల్లాకు)

సంవత్సరం	విద్యార్థులు	నిధులు (రూ.కోట్లలో)
2019	1,01,051	24 కోట్లు
2020-21	1,05,076	8.92 కోట్లు
(2020–21లో కోవిడ్ వల్ల పాఠశాలలు జరగక పోవడంతో ఇంటికే చిక్కీలు, గుడ్లు సరఫరా)		
2021-22లో	1,10,541	59.03 కోట్లు
2022-23లో	1,14,657	62.13 కోట్లు

విద్యా కానుక బడ్జెట్(ఏలూరు జిల్లా)

సంవత్సరం	విద్యార్థులు	బడ్జెట్ (రూ.కోట్లలో)
2020-21	1,22,654	18.77
2021-22	1,39,229	21.30
2022-23	1,87,051	37.33

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 12,460 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు 5వ రోజు సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో ఏర్పాటు చేసిన 69 కేంద్రాల్లో 13,751 మంది విద్యార్థులకు 12,460 మంది హాజరయ్యారు. ఉదయం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫిజిక్స్–1, ఎకనామిక్స్–1, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిజిక్స్ –2, ఎకనామిక్స్–2, పరీక్షలు నిర్వహించారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు ఏలూరు జిల్లాలో 24 కేంద్రాల్లో 2,956 మంది జనరల్ విద్యార్థులకు 2,702 మంది హాజరు కాగా 254 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 248 మందికి 189 మంది హాజరు కాగా 59 మంది గైర్హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 34 కేంద్రాల్లో 5,308 మంది జనరల్ విద్యార్థులకు 4,938 మంది హాజరు కాగా, 365 మంది ఒకేషనల్ విద్యార్థులకు 301 మంది హాజరయ్యారు. తూర్పుగోదావరి జిల్లాలో 11 కేంద్రాల్లో 1595 మంది జనరల్ విద్యార్థులకు 1517 మంది హాజరయ్యారు. 160 మంది ఒకేషనల్ విద్యార్థులకు 135 మంది హాజరు కాగా 25 మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ఏలూరు జిల్లాలో 24 కేంద్రాల్లో 876 మంది జనరల్ విద్యార్థులకు గాను 740 మంది హాజరు కాగా, ఒకేషనల్ విద్యార్థులు 210 మందికి 176 మంది హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 34 కేంద్రాల్లో 1,430 మంది జనరల్ విద్యార్థులకు 1245 మంది హాజరు కాగా, 200 మంది ఒకేషనల్ విద్యార్థులకు 168 మంది హాజరయ్యారు. తూర్పుగోదావరి జిల్లాలో 11 కేంద్రాల్లో 334 మంది జనరల్ విద్యార్థులకు గాను 289 మంది హాజరు కాగా, 69 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 60 మంది హాజరయ్యారు.

డబ్బులు వసూలు చేస్తే ఇంటికే..

తణుకు ప్రభుత్వాస్పత్రి సమావేశంలో మంత్రి కారుమూరి

తణుకు అర్బన్ : పేద రోగుల పట్ల ప్రేమాభిమానం చూపిస్తూ వైద్యసేవలందించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సోమవారం వైద్యవర్గాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోగులను గౌరవంగా పలుకరించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించడంలో ప్రతిఒక్కరూ సేవాతత్వంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అడ్డదారిలో వెళ్తే తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలని.. తమ దృష్టికి వస్తే ఇంటికి పంపించే ఏర్పాటుచేస్తామని హెచ్చరించారు. డబ్బు గుంజేలా విధుల్లో వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.



తణుకులో సూపరింటెండెంట్ డాక్టర్ శివప్రసాద్‌పై మంత్రి కారుమూరికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

సూపరింటెండెంట్‌పై ఫిర్యాదు

కడుపునొప్పితో ఆస్పత్రికి వస్తే 24 గంటల నొప్పి ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాదని, ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేస్తానని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శివప్రసాద్ చెప్పారని.. చేసేదిలేక అత్యవసర పరిస్థితుల్లో రాజమండ్రిలోని ప్రైవేటు ఆస్పత్రిలో రూ. 46 వేలు ఖర్చుచేసి ఆపరేషన్ చేయించానంటూ తణుకుకు చెందిన సిరిమళ్ల శ్రీను మంత్రి కారుమూరికి ఫిర్యాదు చేశారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేయిస్తానని, ఆస్పత్రిలో ఖర్చు చేసిన మొత్తం కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నేరుగా తానే ఇస్తానని హామీ ఇచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ శివప్రసాద్ చిట్టా బయటకు తీస్తున్నామని, పేదరోగులను ఇబ్బందులకు గురిచేసిన అతనిపై కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ఇకపై ఏ ఒక్క కేసు అవసరం లేకుండా రిఫర్ చేయరాదని, సాధ్యమైనంత వరకు ఇక్కడే వైద్యసేవలందించేలా చూడాలని కోరారు. శానిటరీ, సెక్యూరిటీ, ఎంఎన్‌ఓలతోపాటు పలు విభాగాల్లో పనిచేసే కొందరు డబ్బులు డిమాండ్ చేయడంపై హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం చేసిన భర్త అరెస్టు

సాక్షి, భీమవరం: అనుమానంతో భార్యను హత్య చేయడానికి ప్రయత్నించిన నాగూర్‌సాహెబ్‌ను అరెస్టు చేసినట్లు భీమవరం టుటౌన్ సీఐ అడబాల శ్రీను చెప్పారు. సోమవారం వివరాలు వెల్లడిస్తూ.. వెంకట్రామ థియేటర్ ఎదురుగా కొత్తరాజు కాంప్లెక్స్ మొదటి అంతస్తులోని షాపులో పనిచేస్తున్న షేక్ అమీనాబేగంను ఈ నెల 26న భర్త నాగూర్ సాహెబ్ కత్తెరతో పొడిచి చంపడానికి ప్రయత్నించారు. అమీనాబేగం మెడ, ఛాతీ, నడుముపై పొడవడంతో తీవ్రంగా గాయపడింది. బాధితురాలిని చికిత్స కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించి ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారని సీఐ శ్రీను చెప్పారు.

రజక చెరువులకు లీజులు కట్టించుకోవాలి

ఆకివీడు: జిల్లాలోని రజక చెరువులకు లీజులు కట్టించుకునేలా పంచాయతీలకు ఆదేశాలివ్వాలని డీపీఓ, జాయింట్ కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేసినట్లు ఉమ్మడి జిల్లా రజక సంఘ అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య సోమవారం తెలిపారు. గత మూడేళ్లుగా పంచాయతీల్లోని రజక చెరువులకు లీజులు వసూలు చేయడం లేదని దీనివల్ల పంచాయతీలకు ఆదాయం తగ్గిపోతుందన్నారు. జీఓ 343 ప్రకారం రజకులు ఆయా గ్రామ పంచాయతీల్లోని చెరువులను లీజుకు తీసుకుంటూ వృతి చేసుకుంటున్నారని తెలిపారు. ఆకివీడులోని రాళ్ల చెరువును రజకులు వాడుతున్నారని, గత మూడేళ్లుగా లీజు సొమ్ము నగరపంచాయతీ వసూలు చేయడంలేదని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్‌కు కూడా వినతి పత్రం అందజేశామన్నారు.

బైక్‌లతో ప్రమాదకరంగా ఫీట్లు

నూజివీడు: పట్టణంలోని యువత ప్రధాన రహదారులపై బైక్‌లతో ఫీట్లు చేస్తూ వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నూజివీడు–విజయవాడ ప్రధాన రోడ్డుపై సోమవారం సాయంత్రం ప్రైవేటు పాఠశాల సమీపంలో యువత రోడ్డుపై ప్రమాదభరితంగా ఫీట్లు చేస్తుండటంతో అటుగా వెళ్లే వాహనదారులు ఆందోళనకు గురయ్యారు. వాటిలో ఒక ద్విచక్ర వాహనానికి నంబరు ప్లేటు లేదు. సమాచారం తెలిసి హుటాహుటిన డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే పలువురు పరారవగా, ఒక ద్విచక్రవాహనాన్ని, ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు.



నూజివీడు-విజయవాడ రోడ్డులో ద్విచక్ర వాహనంతో ఫీట్లు చేస్తున్న యువకుడు

హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా యూత్ అధ్యక్షుడిగా షరీఫ్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న ఎండీ షరీఫ్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సామాజిక సేవా రంగంలో విశేష కృషిని గుర్తించి ఏలూరు జిల్లాకు చెందిన ఎండీ షరీఫ్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు కేఎస్ జ్యోతీశ్వర్ రెడ్డి నియమించారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలవడానికి షరీఫ్ బృందం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది. షరీఫ్ బృందం విస్తృత సేవా కార్యక్రమాలను గుర్తించిన అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ ఆఫ్ డెలావేర్ సంస్థ ఈ నెల 27న న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. డాక్టరేట్ పట్టా అందుకుని, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన షరీఫ్‌ను ఏలూరు జిల్లాకు చెందిన పలువురు సామాజికవేత్తలు అభినందించారు.

ఖైదీల్లో పరివర్తన ముఖ్యం

కైకలూరు: క్షణికావేశంలో చిన్నచిన్న గొడవల వల్ల జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలు పరివర్తన చెంది కుటుంబ సభ్యులతో సుఖజీవనం సాగించాలని కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి జి.షణ్ముఖరావు చెప్పారు. స్థానిక సబ్‌జైలును సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైల్లో ఖైదీలకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ సహాయ కేంద్రం ద్వారా పలు చట్టాలపై వారికి అవగాహన కలిగించారు. ఒక్కో ఖైదీ కేసుల వివరాలు తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు కోర్టు న్యాయవాదిని సమకూరుస్తుందన్నారు. అందరూ కనీస చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

బాలుడి అదృశ్యం

జంగారెడ్డిగూడెం: బాలుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎ.పోలవరం గ్రామానికి చెందిన బోనాల సీమోను 8వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 26న ఎ.పోలవరం గ్రామంలో రోడ్డుపై పార్క్ చేసి ఉన్న మోటార్‌సైకిల్‌ను తీయబోయి కింద పడవేశాడు. విషయం తెలిస్తే తల్లిదండ్రులు కొడతారేమోనన్న భయంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని, ఆచూకీ కోసం ప్రయత్నించి ఫలితం లేకపోవడంతో సోమవారం ఫిర్యాదు చేశారని, కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ONE SITTING: 10th, 12th, B.A, B.Com., B.Sc., M.A., M.Com, M.Sc, B.Ed, BBA, BCA, MBA, MCA, Nursing, Pharmacy, Dip in Vet, B.Tech., from Recog. University in India (for Discontinued) ✆ : 73383 76874 [R-05]

COACHING

■ Long Term Coaching to CA Foundation along with Intermediate in Andhra Loyola College, VJA. Classes commence from 29th June 2023. Hostel facility available. Interested Students pls contact. ✆ 94927 31359 [B-127]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2401]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2352]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781976]

Wanted

■ రాజమండ్రి లో ఇంటిలోనే ఉంటూ పనిచేయు ఆడ మనిషి కావలెను. ఫోన్: 9346577337 [HA-2011]

■ Wanted English Social and Primary teachers in vivekananda E.M.H.School Beside over Bridge Bhimavaram. Cont: 92905 84425 [P-1233192]

■ ప్రముఖ manpower supply సంస్థకి మార్కెటింగ్ సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్లు, సెక్యూరిటీ గార్డు, హౌస్‌కీపింగ్ సిబ్బంది కావలెను. ✆ 97019 50066 [B-128]

■ తాడేపల్లిగూడెంలో అమెజాన్ ప్రొడక్ట్స్ డెలివరీ చేయడానికి డెలివరీ బాయ్స్ కావలెను. జీతం : 13,000 + పెట్రోల్ ఇవ్వబడును. ఆండ్రాయిడ్ ఫోన్, బైక్ లైసెన్స్ కావలెను. ✆ : 077309 43026, 083330 36124 [R-5889]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786362]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 9000408325 [G-786375]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221307]

■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి మాత్రమే ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Man Power & Security. Cont: 7032610569, 7093125169. [NA-5635]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7995374999 [HA-209]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్:9640648899, 9640528899 [HA-206]

■ డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్: 8886733005. [H-781493]

■ మా సంస్థ ద్వారా అన్నదేవర పేటలో గల లిమిటెడ్ కంపెనిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు వెంటనే కావలెను. PF కలదు. ఆకర్షణీయమైన జీతం. అర్హత గల వారు క్రింది నెంబరుకు. సంప్ర : 94412 52041 [P-1214580]

■ వెస్ట్ గోదావరి జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 14 వేలు నుండి 27 వేలు, పెట్రోల్ + రీఛార్జ్ అలవెన్స్‌లు కలవు. Q: 10th. సంప్ర:: 8688344059, 7989274184. 8074091675. delhivery.com [A-836]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



SRI SIDDHARTHA PHARMACY COLLEGE
Nuzvid-521 201, Eluru District, A.P. Ph: 98482 72327

WANTED FACULTY

Applications are invited from eligible candidates for the posts of Professors, Associate Professors and Assistant Professors. Please send to your resume with full details on or before 10-06-2023 through mail.

Our mail ID: principalspcn99@gmail.com.

Date: 29-05-2023

M. Mohan Rao
Secretary & Correspondent

TRIVENI ESTD:1989
JUNIOR & DEGREE COLLEGE
Triveni Nagar, Jangareddygudem, Eluru Dist., AP

WANTED FACULTY

	Salary
Maths, Physics, Chemistry, to teach IIT, JEE (Mains), EAPCET Experience: 2 to 5 years (Objective)	35,000 to 50,000
Maths, Physics, Botany, Zoology, Chemistry to teach Inter & Degree Experience : 0 to 3 Years	15,000 to 25,000

Contact: 93465 72057, 99599 58888

WALK - IN - INTERVIEW

Sri Kakatiya Students step out with full confidence and achieving high profile in their career under the training of SRI KAKATIYA TEAM. If you are deserve to join with us you are welcome to teach integrated course for the following subjects.

Senior Teachers (IIT foundation)	Maths, Physics, Chemistry	25K to 40K
High School	Maths, English	20K to 40K
Primary School	Maths, English, EVS	18K to 25K
Residential (M & F)	Co-ordinators, PET, Wardens	16K to 20K

Walk-in with your credentials on 30th & 31 May 2023 at 9 am to 4pm

email: kakatiyameritschool@gmail.com

SRI KAKATIYA
J.P.Road., BHIMAVARAM -2
Phones : 08816 -227155,99483 99893

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి వారి ఉత్తర్వుల ప్రకారము

C.B.C.E.P.No.56/2020-21

Between :

The Branch Manager, DCCB Bank Ltd., Eluru, Branch Tadepalligudem Main... Plantiff

And

1. శ్రీ నల్లమాటి భాస్కర రావు S/o సూర్యారావు, మౌంజీపాడు
2. శ్రీ నల్లమాటి వేంకటేశ్వరరావు S/o సూర్యారావు, తేతలి
3. శ్రీ చుండూరి నరేంద్ర బాబు S/o ఉమామహేశ్వర పండిట్, కోరుమిల్లి ....Respondents

పై నెంబరు గల E.Pలో 3వ ప్రతివాది శ్రీ చుండూరి నరేంద్ర బాబు S/o ఉమామహేశ్వర పండిట్, కోరుమిల్లి, పెంటపాడు మండలము అయిన మీకు డిప్యూటీ రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఏలూరు వారు సేల్ కన్ఫర్మేషన్ నోటీసులు మూడు పర్యాయములు పంపినప్పటికి సేల్ కన్ఫర్మేషన్ నోటీసులు తిరిగి వచ్చినందున, డిప్యూటీ రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఏలూరు వారి ఉత్తరువుల ప్రకారము ఇందుమూలముగా మీకు సేల్ కన్ఫర్మేషన్ నోటీసులు ఈ ప్రకటన ద్వారా జారీచేయడమైనది.

ఇందుపై మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై డిప్యూటీ రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఏలూరు వారి సమక్షములో ది. 13-06-2023వ తేదీన ఉదయము గం. 11.00లకు మీరు స్వయముగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేనియెడల డిప్యూటీ రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఏలూరు వారిచే భూమి రిజిస్ట్రేషన్ చేయబడునని తెలియజేయడమైనది.

తాడేపల్లిగూడెం
తేది : 29.05.2023

బ్రాంచి మేనేజర్
ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఏలూరు
బ్రాంచ్ తాడేపల్లిగూడెం మెయిన్

గోపుర ప్రతిష్ఠ మహోత్సవాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని శంకరమఠంలోని ఆలమ శిఖర గోపుర ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం మొదటి రోజు వైభవంగా ప్రారంభమయ్యాయి. శంకరాచార్యులకు అర్చన, ఉమామాహేశ్వరస్వామికి అభిషేకం, యోగ లింగేశ్వర స్వామికి, సర్వమంగళ అమ్మవారికి కుంకుమార్చనలు జరిగాయి.





సంక్షేమ పథకాలను కించపరచడం తగదు

బైక్ ర్యాలీలో మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కించపరిచేలా మాట్లాడటం టీడీపీ అధినేత చంద్రబాబుకు తగదని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. సెంటు భూమి స్థలాలపై చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా తణుకు నియోజకవర్గంలో సోమవారం మంత్రి కారుమూరి, యువనేత కారుమూరి సునీల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అందించని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయిలు వెచ్చించి భూమి కొనుగోలు చేసి పట్టణ పరిధిలో సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలాలను పంపిణీ చేయడాన్ని చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ముందుగా తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ సజ్జాపురం, సొసైటీరోడ్డు, జాతీయరహదారి, పైడిపర్రు, రాష్ట్రపతి రోడ్డు, వేల్పూరు రోడ్డు, వేల్పూరు, రేలంగి మీదుగా అత్తిలి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, యిండుగపల్లి బల రామకృష్ణ, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, బోడపాటి వీర్రాజు, జంగం ఆనంద్‌కుమార్, కోట నాగేశ్వరరావు, మారిశెట్టి శివశంకర్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.


తణుకులో బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి కారుమూరి, తనయుడు సునీల్‌కుమార్, పార్టీ శ్రేణులు

అత్తిలి: నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి ఒక సెంటు స్థలం ఇస్తే సమాధి కట్టుకోవడానికి సరిపోదని ప్రతిపక్ష నాయకుడు దుర్మార్గ ఆలోచనకు నిరసనగా సోమవారం చేపట్టిన భారీ బైక్‌ర్యాలీ విజయవంతం అయిందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. తణుకు నియోజకవర్గంలో మూడు మండలాలు మీదుగా సుమారు పదివేల మందితో భారీ బైక్‌ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణీ ప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, తణుకు మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, సర్పంచ్ గంటావిజేత నాగరాజు, జడ్పీ కోప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, జిల్లా ప్రచార కమిటి అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ వెలుగులు


ముదునూరు వెలమపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో సంక్షేమ వెలుగులు వచ్చాయని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ముదునూరు గ్రామంలో మంత్రి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబువి అన్నీ మోసపూరిత వాగ్దానాలని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం జగన్‌కు వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు పనుతున్నాయన్నారు. టీడీపీ మహానాడులో చంద్రబాబు రాబోయే ఎన్నికల గురించి మ్యానిఫెస్టో ప్రకటించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారన్నారు. జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. డీపీవో, మండల ప్రత్యేకాధికారి జీవీకే మల్లికార్జున రావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పులూరి వరలక్ష్మి, ఎంపీపీ దాసరి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

పెంటపాడు: మండలంలో ఆదివారం సాయంత్రం చిలకంపాడు లాకుల సమీపంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పెంటపాడు ఎస్సై జి. సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం చిలకంపాడుకు చెందిన కంది కృష్ణమూర్తి(38) సోదరుడు అప్పన్నతో కలిసి పెరుగు తీసుకొచ్చేందుకు చిలకంపాడు లాకుల వద్ద దుకాణానికి మోటార్‌సైకిల్‌పై వెళ్లాడు. తిరిగి రోడ్డు దాటుతుండగా గూడెం నుంచి పిప్పర వెళుతున్న మోటార్ సైకిల్ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సోదరుడు అప్పన్నకు స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాలపాలైన కృష్ణమూర్తిని 108 అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి, అక్కడ నుంచి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఏలూరుకు తరలించారు. చికిత్స పొందుతూ కృష్ణమూర్తిని సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య సరోజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొనసాగుతున్న విజ్ఞాన తరగతులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): సైన్స్ పట్ల విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా సభ్యులు ప్రత్తి వీరాస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని గ్రేడ్ -1 గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం అధికారి వానపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ సిటిజన్ దుర్గమ్మచే మెడిటేషన్ కార్యక్రమం, విశ్రాంత ఎంఈఓ సాల్మన్ రాజుచే ఇంగ్లీషు గ్రామర్, విశ్రాంత ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ జి.శ్రీనివాస్‌చే దేశసేవ, సంరక్షణలపై డిఫెన్స్‌లో ఆయన అనుభవాలను వెల్లడించారు. విశ్రాంత ఎల్ఐసీ ఉద్యోగి గరికిపాటి బాపయ్యశర్మ విద్యార్థులకు పలు అంశాలు బోధించారు.

వరాల వెంకన్న కల్యాణోత్సవాలు

అత్తిలి: ఈడూరు గ్రామంలో వేంచేసియున్న వరాల వెంకటేశ్వరస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సన్నిధి నాగ వెంకట సత్య సూర్య రామలింగేశ్వరరావు, వీరపద్మ, మామిడిపల్లి రాంబాబు, నాగమణి దంపతులచే స్వామివారికి సుప్రభాతసేవ, మేలుకొలుపు, తోమాలసేవ జరిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.





నాలుగేళ్లలో ఎంత తేడా!

నాడు

విరిగిన బెంచీలు.. బీటలు వారిన గోడలు.. పెచ్చులూడే పైకప్పులు.. వర్షం వస్తే సెలవులే.. సగం విద్యా సంవత్సరం పూర్తయ్యే దాకా అందని పాఠ్య పుస్తకాలు, అసలు పిల్లలు బడికి వస్తున్నారో లేదో పట్టించుకోని పరిస్థితి. ఇదీ నాలుగేళ్ల క్రితం వరకు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితి.

నేడు

ప్రస్తుతం అందమైన భవనాలు.. పిల్లల కోసం డబుల్ డెస్క్ బెంచీలు.. డిజిటల్ తరగతి గదులు.. ద్విభాషా పాఠ్య పుస్తకాలు.. ఇంగ్లిష్ ల్యాబ్‌లు, ఆర్వో నీరు.. పరిశుభ్రంగా ఉండే మరుగుదొడ్లు.. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే రెండు జతల యూనిఫారం, బూట్లు, బెల్టు, పుస్తకాలు పెట్టి స్కూలు బ్యాగు అందజేత.. అన్నింటికీ మించి పిల్లలను బడికి పంపించే తల్లుల ఖాతాలో ఏటా రూ.15 వేల కానుక.



వస్తున్నారు టాపర్లు



మారిన సర్కారు బడి.. మురిసిన చదువుల తల్లి

విద్యా సంస్కరణల కోసం రూ.59,173.72 కోట్ల వ్యయం

- మనబడి నాడు-నేడుతో మారుతున్న ప్రభుత్వ స్కూళ్ల రూపు రేఖలు
- 292 ఉన్నత పాఠశాలలు హైస్కూల్ ప్లస్‌గా అప్‌గ్రేడ్
- 352 కేజీబీవీల్లో +2 బోధన అమలు
- 679 మండలాల్లో బాలికల కోసం ఒక జూనియర్ కళాశాల
- 3 నుంచి 10 తరగతుల విద్యార్థులకు సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో బోధన
- ప్రతి తరగతి గదికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, స్మార్ట్ టీవీలు
- జగనన్న విదేశీ విద్యా దీవెన కింద 1,858 మందికి మేలు



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటి దాకా 2019–23 మధ్య విద్యా రంగంలో పలు ప్రగతిశీల మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలను తలదన్నేలా సకల సదుపాయాలతో రూపు దిద్దుకున్నాయి. 'మనబడి నాడు–నేడు' పథకంతో ప్రభుత్వ విద్యా సంస్థలు సమూల మార్పులతో సమున్నతంగా మారాయి. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. ఒకప్పుడు ప్రభుత్వ స్కూళ్లు అంటే చులకనగా చూసే పరిస్థితి నుంచి ఇంగ్లిష్ మీడియంలో పదో తరగతి పరీక్షలు రాసి.. టాప్ మార్కులు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ సంస్కరణలకు అద్దంపట్టారు. విద్యా రంగ సంస్కరణల కోసమే గత నాలుగేళ్లల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ.59,173.72 కోట్లు వెచ్చించింది. ఇందులో భాగంగా జగనన్న అమ్మ ఒడి, మనబడి నాడు–నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, పాఠ్యాంశాల సంస్కరణలు, మరుగుదొడ్ల నిర్వహణ నిధి, పాఠశాల నిర్వహణ నిధి వంటి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచే లక్ష్యంతో సమగ్ర విద్యా, పరిపాలనా సంస్కరణలు అమలు చేశారు. స్కూళ్లలో చేపట్టిన నాడు–నేడు పనులు పూర్తయి విద్యార్థులకు అందుబాటులోకి రాగా, ప్రస్తుతం రెండో దశ పనులు జరుగుతున్నాయి.

- సాక్షి, అమరావతి

నాలుగేళ్లల్లో విద్యా పథకాలకు ప్రభుత్వం చేసిన ఖర్చు (రూ.కోట్లలో)

పథకం	లబ్ధిదారులు	నిధులు
జగనన్న అమ్మ ఒడి	44,48,865	19,674.34
జగనన్న విద్యా దీవెన	26,98,728	10,636.67
జగనన్న వసతి దీవెన	25,17,245	4,275.76
జగనన్న గోరుముద్ద	43,26,782	3,590.00
జగనన్న విద్యా కానుక	47,40,421	2,368.33
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	35,70,675	6,141.34
మనబడి నాడు-నేడు ఫేజ్1	15,715 స్కూల్స్	3,669.00
మనబడి నాడు-నేడు ఫేజ్2	22,344 స్కూల్స్	8,000.00
8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు	5,18,740	685.87
జగనన్న విదేశీ విద్యా దీవెన	1,858	132.41

మొత్తం వ్యయం: 59,173.72 కోట్లు

అమ్మ ఒడి.. గోరుముద్ద.. విద్యా కానుక

పిల్లల చదువుకు తల్లిదండ్రుల పేదరికం అడ్డురాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అమ్మ ఒడి పథకంతో అర్హురాలైన ప్రతి పేద తల్లికి ఏటా రూ.15 వేల చొప్పున ఇప్పటి దాకా రూ.19,674.34 కోట్లు తల్లులకు అందించింది. జగనన్న గోరుముద్ద పథకంతో నాణ్యమైన, రుచికరమైన పోషకాహారాన్ని మధ్యాహ్న భోజనంగా పిల్లలకు అందించేందుకు రోజుకో రకం మెనూ ప్రకటించింది. వారంలో ఐదు రోజులు గుడ్డు, మూడు రోజులు చిక్కి (వేరుశనగ, బెల్లంతో తయారీ) పిల్లలకు అందిస్తున్నారు. ఏటా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం రూ.1,800 కోట్లు వెచ్చిస్తోంది. పాఠశాలల్లో పిల్లల ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ప్రభుత్వం బోధన–అభ్యాస సామగ్రిని సరఫరా చేస్తోంది. అందుకోసం జగనన్న విద్యా కానుకగా ప్రతి కిట్‌లో ఒక బ్యాగ్, స్టిచింగ్ చార్జీతో సహా 3 జతల యూనిఫారాలు, ఒక బెల్ట్, జత షూ, రెండు జతల సాక్స్‌లు, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లు ఇంగ్లిష్–తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అందిస్తోంది. ప్రభుత్వం జగనన్న విద్యా కానుక కింద 47 లక్షల మంది విద్యార్థుల కోసం మూడేళ్లలో రూ.2,368.33 కోట్లు ఖర్చు చేసింది.



విద్యపై చేసే ఖర్చు భవిష్యత్‌కు పెట్టుబడి

ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఇబ్బందులను చూశారు. కనీస సదుపాయాలు లేక ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోయి విద్యార్థుల భవిష్యత్ ఏంటో తెలియని పరిస్థితి. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు వీలుగా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే బృహత్తర సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నాడు–నేడు ద్వారా రూ.వేల కోట్ల నిధులతో పనులు చేపట్టారు. రాష్ట్రంలోని 45 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలను మూడు విడతల్లో అభివృద్ధి పరిచేలా కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చారు. 2019–20లో తొలి విడతగా 15,715 స్కూళ్లలో రూ.3,669 కోట్లతో కనీసం 9 రకాల మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. నీటి వసతితో మరుగు దొడ్లు, తాగునీటి సదుపాయం, మేజర్, మైనర్ మరమ్మతులు, విద్యుత్ సదుపాయం, విద్యార్థులు, టీచర్లకు డ్యూయెల్ డెస్కులు, బెంచీలు, కుర్చీలు, బీరువాలు, టేబుళ్లు వంటి ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డులు, పాఠశాల మొత్తానికి పెయింటింగ్, ఇంగ్లిష్ ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి వసతులు కల్పించారు. ఆ తర్వాత కిచెన్‌షెడ్లు, అదనపు తరగతి గదులు, డిజిటల్ తరగతులు దీనికి జోడించారు. ప్రభుత్వ స్కూళ్లతో పాటు జూనియర్ కాలేజీలు, హాస్టళ్లు, భవిత కేంద్రాలు, జిల్లా విద్యా బోధనా శిక్షణ కళాశాలల(డైట్స్)తో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెస్తున్న శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లనూ నాడు–నేడులోకి చేర్చింది. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లు, కేజీబీవీలు.. మొత్తంగా తొలివిడతలో 61,661 విద్యా సంస్థల్లో రూ.16,450.69 కోట్లతో పది రకాల సదుపాయాలు కల్పించారు. నాడు–నేడు రెండో దశలో రూ.8,000 కోట్లతో 22,344 స్కూళ్లలో పనులు చేపట్టారు.

బోధన, పాఠ్య ప్రణాళికలో సంస్కరణలు

వైఎస్సార్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి, పేదింటి పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా ప్రమాణాలను తీసుకొచ్చింది. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) విధానాన్ని దశల వారీగా అమలు చేస్తోంది. ఇప్పటికే 1,000 పాఠశాలల్లో సీబీఎస్‌ఈ అమలు చేస్తోంది. పునాది స్థాయి నుంచే విద్యా రంగాన్ని పటిష్టం చేసేలా కరిక్యులమ్ సంస్కరణలు చేపట్టింది. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రయోజనకరంగా బైలింగ్యువల్ పాఠ్య పుస్తకాలను అందిస్తోంది. ఉన్నత పాఠశాలలో పదో తరగతి పాసైన బాలికలందరూ చదువుకు దూరం కాకూడదని ప్రతి మండలంలో ఒక జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. 292 ఉన్నత పాఠశాలలను బాలికల కోసం హైస్కూల్ ప్లస్‌గా అప్‌గ్రేడ్ చేసింది. మొత్తం 352 కేజీబీవీలలో ప్లస్ 2 ప్రవేశపెట్టింది. మొత్తం 679 మండలాల్లో బాలికల కోసం కనీసం ఒక జూనియర్ కళాశాల ఉంది. కోవిడ్ అనుభవాల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం డిజిటల్ లెర్నింగ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. అన్ని స్థాయిల్లో పాఠ్య పుస్తకాలను డిజిటల్ పీడీఎఫ్ రూపంలో ఆన్‌లైన్‌లో ఉంచడంతో పాటు 2022–23లో 8వ తరగతి విద్యార్థులకు రూ.686 కోట్లతో బైజూస్ కంటెంట్‌తో కూడిన 5.18 లక్షల ట్యాబులను ఉచితంగా అందించింది. వీటితో పాటు నాడు–నేడు మొదటి దశలో అభివృద్ధి చేసిన 15,715 పాఠశాలల్లో 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, 10,038 స్మార్ట్ టీవీలను సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. జగనన్న విదేశీ విద్యా దీవెన కింద 1,858 మందికి రూ.132.41 కోట్ల లబ్ధి చేకూరింది.

మహిళలకు జగన్ 'ఆసరా'

2019 ఎన్నికల నాటికి పొదుపు సంఘాల పేరిట ఉన్న అప్పు మొత్తం ప్రభుత్వమే నేరుగా మహిళలకు అందజేత

- చంద్రబాబు మోసంతో పొదుపు సంఘాల వ్యవస్థ కుదేలు
- రోజువారీ పొదుపు కార్యక్రమాలకూ దూరం
- ఎన్నికల ముందు హామీఇచ్చి ఆ తర్వాత పైసా కూడా మాఫీ చేయని బాబు
- సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక 'వైఎస్సార్ ఆసరా'తో భరోసా
- ఫలితంగా వడ్డీ, చక్రవడ్డీలతో పేద మహిళలు అప్పులపాలు
- వైఎస్సార్ సున్నా వడ్డీ పథకానికీ మళ్లీ జీవం



సాక్షి, అమరావతి : చంద్రబాబు నయవంచనతో రాష్ట్రంలో కుదేలైన పొదుపు సంఘాల వ్యవస్థకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరిగి జీవం పోసింది. 2019 అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఏప్రిల్ 11 నాటికి వాటి పేరిట మహిళలకు బ్యాంకుల్లో ఉన్న అప్పు మొత్తం నాలుగు విడతల్లో వారికి చెల్లించేలా 'వైఎస్సార్ ఆసరా' పథకాన్ని అమలుచేయడంతో తిరిగి ఆ వ్యవస్థ గాడిలో పడింది. మన రాష్ట్రంలోని పొదుపు సంఘాల వ్యవస్థకు ఒక ప్రత్యేకత ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకం ప్రవేశపెట్టడంతో రాష్ట్రంలో దాదాపు ప్రతి పేదింటి మహిళ ఈ పొదుపు సంఘాల్లో సభ్యురాలైంది. రాష్ట్రంలో ఈ పురోగతిని చూసి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ పథకానికీ శ్రీకారం చుట్టింది. మరోవైపు.. వైఎస్ ఈ పథకం ప్రవేశపెట్టిన తర్వాత మహిళలు ప్రతి నెలా ఎంతోకొంత పొదుపు చేసుకోవడం.. కుటుంబ అవసరాలకు సంఘం సభ్యులు ఉమ్మడిగా బ్యాంకుల నుంచి లోను తీసుకోవడం.. తిరిగి సకాలంలో అవి చెల్లించేవారు. ఈ సమయంలో 2014 ఎన్నికల ముందు, మహిళలెవరూ డ్వాక్రా రుణాలు చెల్లించవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు. వాటిని మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. కానీ, అధికారంలోకి వచ్చాక ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదు. అప్పట్లో సంబంధిత శాఖ మంత్రిగా పనిచేసిన పరిటాల సునీత ఈ వి షయాన్ని అసెంబ్లీలో లిఖితపూర్వకంగా ప్రకటించారు. దీంతో అప్పటివరకు దేశా నికి ఆదర్శంగా నిలిచిన ఏపీలో పొదుపు సంఘాల వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. చంద్రబాబు మాటలు నమ్మి బ్యాంకు రుణాలు చెల్లించని మహిళలు ఆ రుణాలపై వడ్డీ, చక్రవడ్డీలు పెరిగి బ్యాంకుల వద్ద డిఫాల్టర్లుగా మారారు. చివరకు.. ఒక దశలో వారు తమ రోజువారీ పొదుపు సంఘాల కార్యక్రమాలను దూరంపెట్టారు.

సంఘాలకు జగన్ పూర్వవైభవం..

కానీ, వైఎస్ జగన్ 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు.. 'పొదుపు' మహిళల పేరిట అప్పటి వరకు ఉన్న రూ.25,517 కోట్ల అప్పును వారికే నేరుగా నాలుగు విడతల్లో చెల్లించేందుకు సీఎం హోదాలో ఆయన వైఎస్సార్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మూడు విడతల్లో మొత్తం రూ.19,178.17 కోట్లను నేరుగా ఆయా మహిళల ఖాతాల్లో ఆయన జమచేశారు. మరోవైపు.. సకాలంలో బ్యాంకు రుణాలు చెల్లించే పొదుపు మహిళలకు ప్రభుత్వం వడ్డీ చెల్లించే విధానానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుడితే.. ఆ తర్వాత చంద్రబాబు ప్రభుత్వం దానికి మంగళం పాడింది. కానీ, వైఎస్ జగన్ సీఎం అయ్యాక వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టారు. దీంతో మహిళలు తిరిగి పొదుపు సంఘాల కార్యక్రమాలపట్ల ఆసక్తి పెంచుకున్నారు. అలాగే, చంద్రబాబు తీరుతో అప్పట్లో 60 శాతం పైబడి సంఘాలు సీ, డీ గ్రేడ్‌లకు పడిపోతే.. ఇప్పుడు రాష్ట్రంలో 91 శాతానికి పైగా సంఘాలు ఏ, బీ గ్రేడ్‌లో కొనసాగుతున్నాయి. ఫలితంగా దేశంలోనే అత్యధికంగా మన రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళలు 99.5 శాతం మేర తమ రుణాలు సకాలంలో తిరిగి చెల్లిస్తున్నారు.

ఆతిథ్య ఆంధ్ర

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌తో అంతర్జాతీయ స్థాయి హోటళ్ల రాక

- ఆతిథ్య రంగంలో రూ.8 వేల నుంచి రూ.10 వేల కోట్ల పెట్టుబడులు
- ఎంవోయూలను పూర్తిస్థాయి పెట్టుబడులుగా తీసుకొచ్చేలా ఏపీటీడీసీ చర్యలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఆతిథ్య రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో దేశ, విదేశీ పర్యాటకులకు ఆతిథ్యమిస్తోంది. అంతర్జాతీయ స్థాయి లగ్జరీ హోటళ్లకు పెట్టింది పేరైన ఒబెరాయ్, హయత్, తాజ్ గ్రూప్‌లతో పాటు దేశీయ సంస్థలైన గారిసన్, మేఫెయిర్ హోటళ్ల రాకతో సరికొత్త అనుభూతిని పంచనుంది. అత్యాధునిక సౌకర్యాలతో రిసార్ట్స్ (ఇండిపెండెంట్ విల్లా), స్టార్ హోటళ్ల నిర్మాణంతో అతిథ్య రంగం విస్తరించనుంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పర్యాటక రంగానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. రాష్ట్ర పర్యాటకానికి సంబంధించి మొత్తం రూ.19,345 కోట్ల పెట్టుబడులతో 117 ఎంవోలు కుదిరాయి. వీటి ద్వారా సుమారు 51 వేల మందికి ఉపాధి లభించనుంది. ఇందులో ఇప్పటికే 45 ప్రాజెక్టులకు డీపీఆర్‌లు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ)కి వచ్చాయి. ఈ పెట్టుబడుల ఒప్పందాల్లో రూ.8 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల వరకు ఆతిథ్య రంగానికి చెందినవేనని అధి కారులు తెలిపారు. 20 వరకు అంతర్జాతీయ స్థాయి లగ్జరీ హోటళ్లు రాష్ట్రంలో రానున్నాయి. వీటి ద్వారా 20 వేల మందికి ఉపాధి లభిస్తుందని అధికారులు తెలిపారు. ఇందులో రూ.4949.41 కోట్ల పెట్టుబడులకు త్వరలో అన్ని అనుమతులిచ్చి, పని ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నారు.

ఒబెరాయ్ రూ.1,350 కోట్ల పెట్టుబడి

రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో రూ.1,350 కోట్ల అంచనాతో 7 స్టార్ సౌకర్యాలతో లగ్జరీ రిసార్ట్స్ నిర్మాణానికి ఒబెరాయ్ ముందుకొచ్చింది. ఇప్పటికే విశాఖ (అన్నవరం), తిరుపతి (పేరూరు)లో నిర్మాణాలకు ఒప్పందాలు పూర్తయ్యాయి. రెండు వారాల్లోగా గండికోటలో కూడా హోటల్ నిర్మాణానికి ఒప్పందాలు చేసుకుని జూలై చివరికి పనులు ప్రారంభించనుంది. అనంతరం రాజమండ్రి (పిచ్చుకలంక), హార్సిలీహిల్స్ ప్రాంతాల్లోనూ రిసార్టులు, కన్వెన్షన్ సెంటర్లను అభివృద్ధి చేయనుంది. ఒబెరాయ్ సంస్థల ద్వారానే 10,900 మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

హయత్, తాజ్ గ్రూప్ ఐదు నక్షత్రాల హోటళ్లు

తాజ్ సంస్థ విశాఖలో రూ.1050 కోట్లతో 60 ఎకరాల్లో లగ్జరీ రిసార్టులు నిర్మించనుంది. ఈ ప్రతిపాదన ప్రస్తుతం స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ పరిశీలనలో ఉంది. తాజ్ నిర్మించే టెక్నాలజీ స్పేస్‌లో రెస్టారెంట్లు, షాపులు, గేమింగ్ జోన్, రూఫ్ టాప్ హెలిప్యాడ్, ఒలింపిక్ లెంగ్త్ స్విమ్మింగ్ పూల్, జాగింగ్ ట్రాక్ రానున్నాయి. హయత్ సంస్థ విశాఖ శిల్పారామంలో రూ.200 కోట్లతో 3 ఎకరాల్లో, తిరుపతి శిల్పారామంలో రూ.204 కోట్లతో 2.66 ఎకరాల్లో ఐదు నక్షత్రాల హోటళ్ల నిర్మాణానికి ముందుకొచ్చింది. వీటి ద్వారా 5,100 మందికి ఉపాధి లభిస్తుంది. ఈ సంస్థ ఇప్పటికే విజయవాడలో రూ.92.61 కోట్లతో నాలుగు నక్షత్రాల హోటల్ నిర్మించింది. ఆధ్యాత్మిక టూరిజంలో భాగంగా ఇస్కాన్ చారిటీస్ (బెంగళూరు) ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా పెనుకొండ జ్ఞానగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద రూ.100 కోట్లతో స్పిరిచ్యువల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.

మరికొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు

- ఏసీఈ అర్బన్ సంస్థ రూ.414 కోట్లతో 2,847 ఎకరాల్లో కాకినాడలో ఐదు నక్షత్రాల హోటల్‌తో పాటు కాకినాడ బీచ్ ఫ్రంట్ అభివృద్ధి
- ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్స్ పేరూరులో రూ.218 కోట్లతో 5 ఎకరాల్లో, కడప శిల్పారామంలో 78.73 కోట్లతో రెండెకరాల్లో ఐదు నక్షత్రాల హోటళ్లు..ఎకో–ఐఎస్ఎల్ఈ రిసార్ట్స్ సంస్థ అనంతగిరి (అరకు)లో రూ.243 కోట్లతో 43.1 ఎకరాల్లో 5 స్టార్ హోటల్
- గార్రిసన్ సంస్థ యండాడ (విశాఖ)లో రూ.122 కోట్లతో 3.87 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్ – హోటల్
- మైఫెయిర్ గ్రూప్ అన్నవరం (విశాఖ)లో రూ.500 కోట్లతో 50 ఎకరాల్లో రిసార్టులు
- వైష్ణోవి వెర్సటైల్ వెంచర్స్ పేరూరులో రూ.125 కోట్లతో ఐదు నక్షత్రాల హోటల్
- హిగ్గాని ఎంటర్‌ప్రైజెస్ విశాఖలో రూ.120 కోట్లతో టన్నెల్ అక్వేరియం – హోటల్
- విశాఖ తెన్నేటి బీచ్‌లో ఎంవీ మా షిప్‌ను రూ.30 కోట్లతో షోర్ రిసార్టుగా తీర్చిదిద్ద నున్నారు. శ్రీశైలంలో రూ.100 కోట్లతో రెండెకరాల్లో 3 నక్షత్రాల హోటల్, రూ.35.3 కోట్లతో రాయచోటిలో రూ.45.5 కోట్లతో కన్వెన్షన్ సెంటర్, హోటళ్లు రానున్నాయి. వీటికి డీపీఆర్లు సిద్ధంగా ఉండగా పీపీపీ గైడ్‌లైన్స్, అగ్రిమెంట్ పనులు వేగంగా పూర్తి చేసేలా కార్యచరణ రూపొందిస్తున్నట్టు ఏపీటీడీసీ ఎండీ కె.కన్న బాబు తెలిపారు. కాగా, ప్రభుత్వంతో ఆయా సంస్థలు కుదుర్చుకున్న ప్రతి ఒప్పందం అమలయ్యేలా ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ చెప్పారు.

ఒబెరాయ్ పెట్టుబడులు ఇలా..

ప్రాంతం	పెట్టుబడి (రూ.కోట్లు)	స్థలం (ఎకరాల్లో)	విల్లాల అభివృద్ధి	ఉద్యోగాలు
అన్నవరం, విశాఖ జిల్లా	350	40	300	5,500
పేరూరు, తిరుపతి	250	20	100	1,500
గండికోట, వైఎస్సార్ జిల్లా	250	50	120	1,500
హార్సిలీ హిల్స్, చిత్తూరు జిల్లా	250	21	120	1,200
పిచ్చుకలంక, తూర్పుగోదావరి జిల్లా	250	30	150	1,200

అట్టడుగు వర్గాల ముందడుగు

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సింహ భాగం పదవులు

సామాజిక న్యాయ సాధనలో సీఎం జగన్ దేశానికే టార్చ్‌బేరర్

- నాలుగేళ్లుగా సామాజిక సాధికారత దిశగా చిత్తశుద్ధితో అడుగులు
- నామినేటెడ్ నుంచి కేబినెట్ దాకా సగానికిపైగా వారికే పదవులు
- సంక్షేమ పథకాల ద్వారా ఆ వర్గాల్లో పేదరిక నిర్మూలనకు చర్యలు

సాక్షి, అమరావతి: ఏపీలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చి పేదరికం నుంచి గట్టెక్కించడం.. అమ్మ ఒడి, విద్యా దీవెన వంటి పథకాలతో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం.. నామినేటెడ్ నుంచి కేబినెట్ వరకు సింహ భాగం పదవులు ఇచ్చి పరిపాలనలో భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా సీఎం జగన్ రాష్ట్రంలో సామాజిక విప్లవాన్ని ఆవిష్కరించారు. దేశంలో సామాజిక న్యాయం నినాదంతో అధికారంలోకి వచ్చిన ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన ముఖ్యమంత్రులు నాటి మాయావతి నుంచి నేటి సిద్ధరామయ్య వరకు ఎవరూ చేయని రీతిలో ఆ వర్గాలకు సీఎం జగన్ సమున్నత గౌరవం ఇచ్చి సామాజిక సాధికారత సాధన దిశగా చిత్తశుద్ధితో అడుగులు వే స్తున్నారని సామాజికవేత్తలు విశ్లేషిస్తున్నారు. సా మాజిక న్యాయ సాధనలో దేశానికే టార్చ్‌బే రర్ (మార్గదర్శకుడు)గా నిలుస్తున్నారని ప్రశంసిస్తున్నారు.

దేశానికే ఆదర్శం

నాలుగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా సీఎం జగన్ రూ.2.11 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో (డీబీటీ) జమ చేశారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల ఖాతాల్లోకే రూ.1,56,987.64 కోట్లు వేశారు. తద్వారా ఆ వర్గాల్లో పేదరిక నిర్మూలనకు సీఎం జగన్ బాటలు వేశారు.

చట్టం చేసి మరీ నామినేటెడ్ పదవులు

- నామినేటెడ్ పదవుల్లో 50% బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి రిజర్వేషన్ చేస్తూ చట్టం చేసి మరీ ఆ వర్గాలకు సీఎం జగన్ పదవులిచ్చారు. ఇలా చట్టం చేయడం దేశంలో ఇదే మొదటిసారి.
- 196 వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవుల్లో బీసీలకు 76 పదవులు (39 శాతం) ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు కలిపి 117 పదవులు (60 శాతం) ఇచ్చారు.
- వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లలో 137 ఛైర్మన్ పదవులలో 53 పదవులు (39శాతం) బీసీలకే ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకుంటే 137 పదవుల్లో 79 పదవులు (58 శాతం) ఆ వర్గాలకే ఇచ్చారు. 137 ప్రభుత్వ కార్పొరేషన్ పదవులకు సంబంధించి.. 484 నామినేటెడ్ డైరెక్టర్ పదవులుంటే అందులో 201 పదవులు బీసీలకు (41 శాతం) ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకుంటే 484 పదవుల్లో 280 పదవులు (58 శాతం) ఆ వర్గాలకే ఇచ్చారు.
- బీసీలకు ప్రత్యేకంగా 56 కార్పొరేషన్లు, ఎస్సీలకు ప్రత్యేకంగా 3 కార్పొరేషన్లు, ఎస్టీలకు 1 కార్పొరేషన్ ఏర్పాటు చేసి.. వాటికి ఆ వర్గాల వారినే ఛైర్మన్లుగా నియమించారు. ఆ కార్పొరేషన్‌లలో 684 డైరెక్టర్ పదవులుంటే అవన్నీ ఆ వర్గాలకే ఇచ్చారు. ఆలయ బోర్డులు, ఆలయ ఛైర్మన్ పదవుల్లో సగ భాగం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకే ఇచ్చారు. దాదాపు 7,006 ఆలయ బోర్డు మెంబర్ల పదవుల్లో సగభాగం 3,503 పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికే ఇచ్చారు.

చేతల్లో సామాజిక న్యాయం

- రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో 50 శాతం ఓట్లు సాధించి.. 151 శాసనసభ స్థానాలు (86.28 శాతం), 22 లోక్‌సభ స్థానాల్లో (88 శాతం) వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించింది. 2019 మే 30న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్.. 2019 జూన్ 8న ఏర్పాటు చేసిన మంత్రివర్గం నుంచే సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టారు. 25 మందితో ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన 14 మందికి (56 శాతం) స్థానం కల్పించి, రాజ్యాధికారంలో సింహభాగం వాటా ఇచ్చారు.
- ఐదుగురు డిప్యూటీ సీఎంలను నియమిస్తే.. అందులో నలుగురి(80 శాతం)ని ఆ వర్గాల నుంచే నియమించారు. శాసనసభ స్పీకర్‌గా బీసీ వర్గానికి చెందిన తమ్మినేని సీతారాం, శాసన మండలి ఛైర్మన్‌గా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎస్సీ వర్గానికి చెందిన కొయ్యే మోషేన్ రాజు, మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా మైనార్టీ వర్గానికి చెందిన మహిళ జకియా ఖానంకు అవకాశం ఇచ్చారు.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి ఏకంగా 17 మందికి (70%) మంత్రివర్గంలో స్థానం కల్పించారు. మండలిలో వైఎస్సార్‌సీపీకి 43 మంది ఎమ్మెల్సీలు ఉంటే.. ఇందులో 29 మంది (68 శాతం) బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారే కావడం గమనార్హం.

స్థానిక సంస్థల్లో..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ సీఎం జగన్ ఉత్తర్వులు జారీ చేస్తే.. వాటికి వ్యతిరేకంగా హైకోర్టులో టీడీపీ నేతలతో చంద్రబాబు కేసులు వేయించారు. దాంతో బీసీలకు రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గాయి. టీడీపీ కుట్రలు చేసి రిజర్వేషన్లు తగ్గించినా.. పార్టీ పరంగా 34 శాతం కంటే ఎక్కువగా ఇస్తానని సీఎం ప్రకటించారు. ఆ మేరకే స్థానిక సంస్థలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి సింహభాగం పదవులు ఇచ్చారు.
- 648 మండలాలకు ఎన్నికలు జరిగితే... 637 మండలాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. ఇందులో 237 మండల పరిషత్ అధ్యక్ష పదవులను బీసీలకు (38 శాతం) ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి ఎంపీపీ పదవుల్లో 67 శాతం ఇచ్చారు.
- రాష్ట్రంలో 13 జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవులలో బీసీలకు 6 (46 శాతం) ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 9 జడ్పీ ఛైర్మన్ పదవులు (69 శాతం) ఇచ్చారు.
- రాష్ట్రంలో 14 కార్పొరేషన్‌లలో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. సీఎం వైఎస్ జగన్ 14 కార్పొరేషన్ మేయర్ పదవుల్లో బీసీలకు ఏకంగా 9 పదవులు (64 శాతం) ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకుంటే 14 కార్పొరేషన్ మేయర్ పదవులకుగాను 12 పదవులు (86 శాతం) ఇచ్చారు.

సుజలాం.. సుఫలాం.. సస్యశ్యామలం

రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చిన సీఎం జగన్

సాక్షి, అమరావతి: కడలి పాలవుతున్న నదీ జలాలను ఒడిసిపట్టేందుకు దివంగత వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని పూర్తి చేసి రైతులకు ఫలాలను అందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లుగా శ్రమిస్తున్నారు. కరోనా ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి, ఏలేరు జలాలను గరిష్టంగా వినియోగించుకోవడం ద్వారా వరుసగా నాలుగేళ్లు ఖరీఫ్, రబీలో కోటి ఎకరాలకు నీళ్లందించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో సైతం వరుసగా నాలుగేళ్లు ఏటా కోటి ఎకరాలకు నీళ్లందించిన దాఖలాలు లేవు. టీడీపీ హయాంలో ఏటా సగటున 50 లక్షల ఎకరాలకు కూడా నీళ్లందించిన దాఖలాలు లేకపోవడం గమనార్హం.

నాడు దుర్భిక్షం.. నేడు సుభిక్షం

- టీడీపీ హయాంలో 2014–19 దుర్భిక్ష పరిస్థితులు నెలకొనగా సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంతో రాష్ట్రం సుభిక్షంగా మారింది.
- నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడం ద్వారా పులిచింతల (45.77 టీఎంసీలు), గండికోట (26.85 టీఎంసీలు), చిత్రావతి (పది టీఎంసీలు), సోమశిల (78 టీఎంసీలు), కండలేరు(68.03 టీఎంసీలు), గోరకల్లు (12.44 టీఎంసీలు), అవుకు (4.15 టీఎంసీలు) రిజర్వాయర్లలో పూర్తి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేసి ఆయకట్టుకు నీళ్లందించారు.
- తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన వెలిగోడు రిజర్వాయర్‌లో 2019 నుంచే ఏటా గరిష్ట స్థాయిలో 16.95 టీఎంసీలను నిల్వ చేస్తున్నారు. ఇదే ప్రాజెక్టులో అంతర్భాగమైన బ్రహ్మంసాగర్ మట్టికట్టకు డయాఫ్రమ్‌వాల్ ద్వారా లీకేజీలకు అడ్డుకట్ట వేసి 2020లో గరిష్ట స్థాయిలో 17.74 టీఎంసీలను నిల్వ చేశారు. తద్వారా తెలుగుగంగ ప్రాజెక్టు ఆయకట్టు చివరి భూములకు నీళ్లందించేలా మార్గం సుగమం చేశారు.
- శ్రీశైలానికి వరద వచ్చే 30 నుంచి 40 రోజుల్లోనే రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ప్రాజెక్టులను నింపేలా ప్రవాహ సామర్థ్యాన్ని పెంచేలా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, కాలువలను ఆధునికీకరించే పనులను చేపట్టారు.

మహోజ్వల ఘట్టం

సాగునీటి ప్రాజెక్టులను సీఎం వైఎస్ జగన్ ప్రాధాన్యత క్రమంలో చకచకా పూర్తి చేస్తున్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెన్నా డెల్టా జీవనాడులైన సంగం, నెల్లూరు బ్యారేజ్‌లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి గతేడాది సెప్టెంబరు 6న జాతికి అంకితం చేశారు. ఈ రెండు బ్యారేజీల ద్వారా నెల్లూరు జిల్లాలో 4,84,525 ఎకరాల ఆయకట్టును సస్యశ్యామలం చేశారు. నెల్లూరు నగరంతోపాటు పెన్నా పరీవాహక ప్రాంతంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు.



జలాశయంగా రూపుదిద్దుకున్న పోలవరం

పోలవరం ప్రాజెక్టును సాకారం చేస్తూ మహానేత వైఎస్సార్ జలయజ్ఞంలో భాగంగా చేపట్టారు. వంద శాతం వ్యయం భరించి పోలవరాన్ని తామే పూర్తి చేస్తామని విభజన చట్టం సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చింది. కమీషన్ల దాహంతో 2013–14 ధరలకు తామే పూర్తి చేస్తామని నాడు చంద్రబాబు చెప్పడంతో 2016 సెప్టెంబర్ 7న ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికి అప్పగించింది. ఆ తర్వాత లాభాలు వచ్చే పనులను చేపట్టి ప్రాజెక్టును చంద్రబాబు గాలికి వదిలేశారు. కమీషన్ల కోసం చంద్రబాబు ఏటీఎంలా మార్చుకున్నారని ప్రధాని మోదీ సైతం వ్యాఖ్యానించడం అందుకు నిదర్శనం. చంద్రబాబు పాపాల ఫలితంగా గోదావరి వరద ఉధృతికి ప్రధాన డ్యామ్ పునాది డయాఫ్రమ్ వాల్ కోతకు గురై దెబ్బతింది. ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో నాలుగు చోట్ల భారీ గోతులు ఏర్పడ్డాయి. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించి పనులు చేపట్టారు.







Published and Printed by V.Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited Survey no 108/6,Prathipadu Village, Pentapadu Mandal, (West Godavari) and Printed at Jagati Publications Limited Survey no 108/6, Prathipadu Village, Pentapadu Mandal, (West Godavari), Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act), Phone No. 08818 280033. Fax No. 08818 281789 RNI Regn No. APTEL/2008/23807. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్

మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం మద్యం మహమ్మారి నుండి
కుటుంబాలను కాపాడేందుకు మీ సోదరుడిగా నేనున్నానని అక్కా చెల్లెమ్మలకు
భరోసానిస్తూ... ఈ నాలుగేళ్ళలో మన ముఖ్యమంత్రివర్యులు

శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు

దశలవారీగా చేపట్టిన మద్యనియంత్రణ చర్యల ద్వారా మద్యానికి
బానిసలైన కుటుంబాలలో సంతోషాలు నెలకొన్నాయి.



మద్యం / మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై
ప్రజలకు అవగాహన కల్పించేందుకు మద్యవిమోచన ప్రచార కమిటీని
ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

పాదయాత్రలో అక్క-చెల్లెమ్మలకు ఇచ్చిన మాట పక్రారం మద్యపానం నియంత్రణ
విషయంలో గత ప్రభుత్వానికి - జగనన్న ప్రభుత్వానికి మధ్య తేడాలు..

గత ప్రభుత్వంలో	జగనన్న ప్రభుత్వంలో
◆ గత ప్రభుత్వ హయాంలో 4,380 మద్యం దుకాణాలు ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉండేవి.	◆ జగనన్న అధికారం చేపట్టగానే (2019 అక్టోబర్ 1 నుండి) మద్యం దుకాణాలన్నీ ప్రభుత్వపరం చేసి 2,934కు కుదింపు..
◆ గత ప్రభుత్వం ప్రైవేటు మద్యం దుకాణాలకు అనుబంధంగా 43,000 బెల్ట్ దుకాణాలు నిర్వహణ.	◆ జగనన్న ప్రభుత్వం రాగానే బెల్ట్ దుకాణాలన్నీ పూర్తిగా తొలగించడం జరిగింది. మద్యం అందుబాటును దూరం చేశాం.
◆ గత ప్రభుత్వ హయాంలో ప్రతి మద్యం షాప్‌నకు అనుబంధంగా పర్మిట్ రూంలు ఉండేవి.	◆ జగనన్న ప్రభుత్వంలో పర్మిట్ రూంలు నిషేధించబడినవి.
◆ గత ప్రభుత్వ హయాంలో మద్యవినియోగం ప్రోత్సహించే చర్యలతో విక్రయాలు విపరీతంగా ఉండేవి.	◆ ప్రస్తుతం మద్యం దుకాణాలు, అందుబాటు సమయం తగ్గింపు, ధరలు పెంపు వంటి చర్యల వల్ల విక్రయాల సంఖ్య గణనీయంగా తగ్గింది.
◆ గత ప్రభుత్వంలో ఉదయం 10 గం.ల నుంచి రాత్రి 11.00 గం.ల వరకు విక్రయాలు సాగించేవి. అనధికారికంగా 24 గంటలు విక్రయిస్తూ ఉండేవాళ్ళు.	◆ జగనన్న ప్రభుత్వంలో ఉదయం 11 గం.ల నుంచి రాత్రి 9 గం.ల నిర్ణీత సమయంలో మాత్రమే విక్రయాలకు అనుమతి.
◆ గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన, ఆరోగ్య ప్రమాణాలు దెబ్బతినే విధంగా ఉండేవి.	◆ ప్రజల జీవన, ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపరిచే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో వినియోగ స్థాయిలు తగ్గించేందుకు ప్రభుత్వం



అమ్మకం, రవాణా పై
ఫిర్యాదు చేసేందుకు
ప్రత్యేక హెల్ప్ లైన్
14500

జగనన్న ప్రభుత్వం మద్యనియంత్రణలో భాగంగా
తీసుకున్న చర్యలవల్ల గత ప్రభుత్వం (2018-19
సంవత్సరం) లో జరిగిన మద్యవినియోగం
(కేసులు అమ్మకం)తో పోల్చుకుంటే..
2022-23 సంవత్సరానికి IML 13%,
బీరు వినియోగం సగానికి పైగా అంటే 58% తగ్గింది.

లక్షలాది కుటుంబాల్లో వెలకట్టలేని సంతోషాలు



ప్రపంచస్థాయి ప్రమాణాలకు
అనుగుణంగా మద్యం నాణ్యతను
నిర్ధారించడానికి సుమారు
రూ. 10కోట్లకు పైగా ఖర్చుతో
5 ఎక్సైజ్ ల్యాబ్‌లు
ఆధునికీకరించబడ్డాయి.

ప్రత్యామ్నాయ జీవనోపాధి - 28.05.2023 నాటికి గుర్తించిన కుటుంబాలు మరియు పంపిణీ చేసిన రుణాలు
28.05.2023 నాటికి అక్రమ మద్యం తయారుచేయడానికి అవకాశం వున్న గ్రామాల సంఖ్య **141**
ప్రత్యామ్నాయ జీవనోపాధి కొరకు గుర్తించిన కుటుంబాల సంఖ్య **3349**
ప్రత్యామ్నాయ జీవనోపాధి పొందిన కుటుంబాల సంఖ్య **1696**
ఇప్పటివరకు వస్తువులు / పంపిణీ చేయబడిన మొత్తము రూ. **12,79,73,800**

డ్రగ్స్‌తో చెలగాటం - ప్రాణానికి సంకటం



మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

మద్యం వద్దు ... ఆరోగ్యం ముద్దు ...